# ఆనందభైరవి రాగాన్ని ఉపయోగించిన తొలి వాగ్గేయకారుడు?

**గ్రూప్స్**
**తెలంగాణ సాహిత్యం**
**ప్రత్యేకం**

## తెలంగాణ ప్రాచీన కవులు

### పాల్కురికి సోమనాథుడు (1160-1240)

**జన్మస్థలం:** వరంగల్ జిల్లా జనగామ సమీపంలోని పాలకుర్తి.

**బిరుదులు:** ప్రథమాంధ్ర విప్లవ కవి, దేశీ కవిత్వోద్యమ పితామహుడు.

**రచనా శిల్పం:** 'అల్పాక్షరాల అనల్పార్థ రచన'

**రచనలు:**

1. **పద్య ప్రకృతులు:**
   అనుభవసారం, చతుర్వేదసారం, చెన్న మల్లు సీసములు, వృషాధిప శతకం
2. **లఘుకృతులు:**
   బసవరగడ, నమస్కార గద్య, శరణుబసవ గద్య, బసవాష్టకం, బసవోదాహరణం, బసవలింగ నామావళి.
3. **ద్విపద కావ్యాలు:**
   బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర, మల్లమదేవి పురాణం (అలభ్యం).

పాల్కురికి సోమనాథుడు కాకతీయుల కాలానికి చెందినవాడు. పరిశోధకులు పాల్కురికి సోమనాథుణ్ని 'తెలంగాణ ఆదికవి'గా పేర్కొంటారు. తెలుగు కవితా ప్రపంచంలో ప్రథమాంధ్ర విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు. తెలుగు సాహిత్యంలో శైవ సాహిత్యానికి సుస్థిర స్థానం సంపాదించి పెట్టిన వారిలో పాల్కురికి ఆద్యుడు, అగ్రగణ్యుడు. పాల్కురికి సోమనాథుడు ద్విపద కావ్య ప్రక్రియకు ఆద్యుడు. ఉదాహరణ కావ్య రచనకు మార్గదర్శకుడు.

సంఖ్యా నియమం, మకుట నియమం ఉన్న మొదటి శతకం వృషాధిప శతకం. పాల్కురికి సోమనాథుడి తొలి రచన అనుభవసారం. తెలుగు సాహిత్యంలో శుద్ధమైన తొలి దేశీ స్వతంత్ర పురాణంగా బసవ పురాణం పేరొందింది. ఇది ఏడు ఆశ్వాసాల ద్విపద కావ్యం. సమకాలీన సమాజాన్ని చిత్రించిన తొలి తెలుగు సాంఘిక కావ్యం బసవ పురాణం. పాల్కురికి సోమనాథుడి ద్విపద బసవ పురాణాన్ని పిడుపర్తి సోమన పద్యకావ్యంగా రాశారు.

రుద్రపశుపతి, గొడగూచి, బెజ్జ మహాదేవి, ఉడుమూరి కన్నప్ప, ముగ్ధ సంగయ్య, చిరుతొండ నంబి లాంటి చిన్నపాత్రలకు పాల్కురికి సోమన కావ్య ప్రవేశం కల్పించారు. 'ఉరుతర పద్యోక్తులకంటే సరసమై ఎరిగిన జాను తెనుగు' అన్న కవి పాల్కురికి సోమనాథుడు. ఇతడి చివరి కృతి పండితారాధ్య చరిత్ర. తెలుగులో తొలిసారిగా జీవిత చరిత్ర రాసింది పాల్కురికి సోమనాథుడే అని విమర్శకుల అభిప్రాయం. తొలి తెలుగు విజ్ఞాన సర్వస్వంగా పండితారాధ్య చరిత్రను విమర్శకులు ప్రశంసించారు.

### బద్దెన (13వ శతాబ్దం)

**బిరుదు:** కమలాసనుడు

**రచనలు:**
నీతిశాస్త్ర ముక్తావళి, సుమతీ శతకం.

బద్దెన కాకతీయుల సామంతరాజు. వేములవాడ చాళుక్య రాజు భద్రభూపాలుడే 'బద్దెన' అని చరిత్రకారుల అభిప్రాయం. ఇతడు రచించిన 'నీతిశాస్త్ర ముక్తావళి' ఒక గొప్ప రాజనీతి గ్రంథం. తెలుగులో వచ్చిన నీతి శతకాల్లో అగ్రగణ్యమైంది సుమతీ శతకం. ఇది కంద పద్య రచనలో వెలువడింది.

### గోన బుద్ధారెడ్డి (13వ శతాబ్దం)

**బిరుదులు:** కవి కల్పతరువు, కవిలోక భోజుడు.

**రచన:** రంగనాథ రామాయణం

**కవితా శైలి:** సరళం, పండిత పామర జన రంజకం

గోన వంశ రాజులు కాకతీయుల సామంతులు. వీరు రాయచూరు ప్రాంతాన్ని పరిపాలించేవారు. గోన బుద్ధారెడ్డి నిజాం రాష్ట్రంలోని రాయచూరు ప్రాంతాన్ని పాలించినట్లు 'బూదపూరు, రాయచూరు శాసనాలు' తెలుపుతున్నాయి. గోన బుద్ధారెడ్డి 'పాత్యగేయేచ మధురం' అనే కావ్యోక్తిని దృష్టిలో పెట్టుకొని రంగనాథ రామాయణాన్ని దేశీ ఛందమైన ద్విపదలో రచించాడు. తెలుగులో వచ్చిన రామాయణ కావ్యాల్లో మొదటిది రంగనాథ రామాయణం. ఇది ద్విపద ప్రక్రియకు చెందిన రచన. గోన బుద్ధారెడ్డి రంగనాథ రామాయణాన్ని యుద్ధ కాండ వరకు మాత్రమే రాశాడు. ఉత్తర కాండను ద్విపదలో రాసిన సోదర జంట కవులు కాచవిభుడు, విఠలనాథుడు. తెలుగులో వెలువడిన ద్విపద కావ్యాల్లో ప్రథమ గౌరవం పొందిన రచన రంగనాథ రామాయణం.

### మారన (13వ శతాబ్దం)

**రచన:** మార్కండేయ పురాణం

మార్కండేయ పురాణాన్ని ప్రథమాంధ్ర మహాపురాణంగా పిలుస్తారు. అష్టాదశ పురాణాల్లో ఇది ఏడోది. మార్కండేయ పురాణం కృతిపతియైన 'నాగయగన్నడు' కాకతీయ రెండో ప్రతాపరుద్రుడి సేనాపతి. మార్కండేయ పురాణం తెలుగులో అనేక మనోహర కథలకు పుట్టినిల్లు. మార్కండేయ పురాణం ఎనిమిది ఆశ్వాసాల చంపూ కథాకావ్యం.

### శరభాంకుడు

**కాలం:**
రెండో ప్రతాపరుద్రుడి సమకాలీకుడు.

**రచన:** శరభాంక లింగమ శతకం

### పోతన (1420-1480)

**నివాసం:** బమ్మెర (ఓరుగల్లు)

**తల్లిదండ్రులు:** కేసన, లక్కమాంబ

**బిరుదులు:**
సహజ పండితుడు, నిగర్వ చూడామణి.

**కవితాశైలి:**
మధుర కవితా నిర్మాణం (అతి మధురం)

**రచనలు:** వీరభద్ర విజయం, నారాయణ శతకం(అలభ్యం), భోగినీ దండకం, మహాభాగవతం.

శ్రీనాథుడి సమకాలీకుల్లో అగ్రగణ్యుడు పోతన. కృతిని మానవులకు అంకితం చేయనని ప్రతిజ్ఞ చేసిన తొలి తెలుగు కవి పోతన. 'సత్కవుల్ హాలికులైననేమి' అని పోతన ప్రకటించాడు. పోతన సర్వజ్ఞ సింగ భూపాలుడు అనే రాజును తిరస్కరించాడు. పోతన భాగవతాన్ని రాస్తూ 'నా జననంబు సఫలంబు జేసెద పునర్జన్మంబు లేకుండగన్' అని చెప్పుకున్నాడు. భాగవత పురాణంలో ద్వాదశ స్కంధాలున్నాయి. పోతన భాగవతాన్ని శ్రీరామచంద్రుడికి అంకితమిచ్చాడు. తెలుగు వాఙ్మయ ప్రపంచంలో పోతనను చిరంజీవిని చేసిన రచన భాగవతం. ఇందులో ప్రధానంగా భక్తి మార్గ ప్రశంస ఉంది. భాగవతాన్ని శుకమహర్షి మోక్షశాస్త్రంగా పేర్కొన్నాడు.

తెలుగు భాగవత పురాణంలో పంచమ స్కంధాన్ని బొప్పరాజు గంగన, షష్ఠమ స్కంధాన్ని ఏర్చూరి సింగన, ఏకాదశ, ద్వాదశ స్కంధాలను వెలిగందుల నారయ రచించగా, 1, 2, 3, 4, 7, 8, 9, 10 స్కంధాలను పోతన రచించారు. క్రీ.శ.1848లో పురాణం హయగ్రీవ శాస్త్రులు తొలిసారిగా భాగవతాన్ని ముద్రించారు. శ్రీకృష్ణుని బాల్య క్రీడలు భాగవతంలోని దశమ స్కంధంలో ఉన్నాయి.

'కమలాక్షునర్చించు కరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ...' అంటూ పోతన ప్రహ్లాద చరిత్రం ఘట్టంలో తన భక్తి పారవశ్యాన్ని చాటుకున్నాడు.

'ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై...' అనే ప్రసిద్ధ పద్యం పోతన భాగవతంలోని గజేంద్రమోక్షం ఘట్టంలోనిది.

భాగవతంలో మధురభక్తికి చక్కని ఉదాహరణగా దశమస్కంధంలో శ్రీకృష్ణుడి రాసక్రీడల సందర్భంలో పోతన చెప్పిన 'నల్లని వాడు పద్మనయనంబులవాడు కృపారసంబుపై..' పద్యాన్ని చెప్పుకోవచ్చు.

### పిల్లలమర్రి పిన వీరభద్రుడు (15వ శతాబ్దం)

**పూర్వీకులు:**
నల్లగొండ జిల్లా పిల్లలమర్రి నివాసులు

**ఆస్థానం:** సాళువ నరసింగరాయలు

**రచనలు:**
శృంగార శాకుంతలం, జైమినీ భారతం.

శ్రీనాథుడి కాలం నాటికి పిల్లలమర్రి వంశస్థులు నెల్లూరులో ప్రధానులుగా ఉండేవారు. పిల్లమర్రి పినవీరభద్రుడు 'వాణి నా రాణి' అని ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించాడు. ఇతడు రచించిన సుప్రసిద్ధ కావ్యం శృంగార శాకుంతలం. దీనికి శకుంతలా పరిణయం అనే పేరుంది. శృంగార శాకుంతలం నాలుగు ఆశ్వాసాల శృంగార ప్రబంధం. ఈ గ్రంథ కృతిపతి చిల్లర వెన్నయామాత్యుడు. జైమినీ భారతం కృతిపతి సాళువ నరసింగరాయలు. కురుక్షేత్రం తర్వాత ధర్మరాజు చేసిన అశ్వమేథ యాగం గురించి జైమిని మహర్షి జనమేయుడికి చెప్పిన కథే జైమినీ భారతం ఇతివృత్తం.

### చరిగొండ ధర్మన్న (1480-1530)

**జన్మస్థలం:** పాలమూరు జిల్లా చరికొండ

**బిరుదులు:** శతలేఖినీ సురత్రాణ, శతఘంట సురవ్రాతాణుడు.

**రచన:** చిత్ర భారతం.

ఇది ఎనిమిది ఆశ్వాసాల ప్రబంధం. చిత్ర భారతానికి మూలం పద్మపురాణం. దీని కృతిపతి ఎనుమలూరి పెద్దన మంత్రి.

### అద్దంకి గంగాధరుడు 1525-1585

**ప్రాంతం:** గోల్కొండ నివాసి

**రచన:** తపతీ సంవరణోపాఖ్యానం

**అంకితం:** ఇబ్రహీం కుతుబ్‌షా

తపతి సంవరణోపాఖ్యానం ఐదు ఆశ్వాసాల ప్రబంధం. ఇది చక్కటి లోకోక్తులతో, 24 రకాల వర్ణనలతో కూడుకున్న ప్రబంధం. మహమ్మదీయ ప్రభువులకు తెలుగు కావ్యాలను అంకితమిచ్చిన ప్రథమ కవి అద్దంకి గంగాధరుడు. ఇబ్రహీం కుతుబ్‌షా తెలుగు కవులకు ఆశ్రయమిచ్చి, తెలుగువారితో స్నేహభావంతో మెలిగాడు.

### పొన్నికంటి తెలగన (1520-1580)

**ప్రాంతం:** గోల్కొండ నివాసి

**రచన:** యయాతి చరిత్ర

పొన్నికంటి తెలగననే పొన్నగంటి తెలగనార్యుడు అని పిలుస్తారు. తొలి అచ్చ తెలుగు కావ్యం యయాతి చరిత్ర. ఈ గ్రంథ కృతిపతి అమీన్ ఖాన్. ఇతడు ఇబ్రహీం కుతుబ్‌షాకు సామంతుడు. యయాతి చరిత్ర అయిదు ఆశ్వాసాల శృంగార కావ్యం.

### మరింగంటి సింగరాచార్యులు (1520-1590)

**బిరుదులు:** శతఘంటావధాని,
అష్టభాషా కవితా విశారదుడు

**రచనలు:**

నిరోష్ఠ్య రామాయణం (దశరథరాజ నందన చరిత్రం), సీతాకళ్యాణం(శుద్ధాంధ్ర ప్రబంధం), తారకబ్రహ్మ రామ శతకం, రామకృష్ణ విజయం(ద్వ్యర్థి కావ్యం), నలయాదవ రాఘవ పాండవీయం(చతుర్థి కావ్యం), శ్రీరంగ శతకం.

తెలుగులో మొదటి నిరోష్ఠ్య రచన దశరథ రాజనందన చరిత్రం. మొదటి అచ్చ తెలుగు నిరోష్ఠ్య రచన శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతా కల్యాణం. తెలుగులో ద్వ్యర్థి, చతుర్థి కావ్యాల రచనలకు ఆద్యుడు మరింగంటి సింగరాచార్యులు.

### ఎలకూచి బాలసరస్వతి (17వ శతాబ్దం)

**జన్మస్థలం:** మహబూబ్‌నగర్ జిల్లా

**ఆస్థానం:** సురభిమాధవ రాయలు

**సంస్థానం:** జటప్రోలు

**రచనలు:** రాఘవ యాదవ పాండవీయం (నాలుగు ఆశ్వాసాల కావ్యం), సుభాషిత త్రిశతి అనువాదం, మల్లభూపాలీయం (నీతి శతకం), చంద్రికా పరిణయం (ప్రబంధ కావ్యం), సురభి మల్లా! వైదుషీ భూషణా! (వైరాగ్య శతకం), రంగకౌముది (యక్షగానం).

భర్తృహరి సుభాషిత త్రిశతిని తెలుగులోకి అనువదించిన తొలి వ్యక్తి ఎలకూచి బాలసరస్వతి. ఇతడే ఆంధ్ర శబ్ద చింతామణి వ్యాఖ్యాత. తెలుగులో త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను ఎలకూచి బాలసరస్వతి రచించి తిరుపతి వేంకటేశ్వరస్వామికి అంకితమిచ్చాడు.

### కంచర్ల గోపన్న (1620 - 1684)

**జన్మస్థలం:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి

**బిరుదు:** భక్త రామదాసు

**రచనలు:** దాశరథీ కీర్తనలు, దాశరథీ శతకం, దాసబోధ.

నిజాం పరిపాలకుడైన అబుల్ హసన్ తానీషా వద్ద మంత్రులైన అక్కన్న, మాదన్నల మేనల్లుడే కంచర్ల గోపన్న. ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా భూమి శిస్తులను దుర్వినియోగం చేశాడన్న ఆరోపణలతో తానీషా గోల్కొండ కోటలో రామదాసును బంధించాడు. భద్రాచలంలోని రామదాసు మండపంలో రామదాసు రాసిన 220 కీర్తనలు చెక్కబడి ఉన్నాయి. ఇతడి కీర్తనలు 'భజన సంప్రదాయానికి' చెందినవి. ఆనందభైరవి రాగాన్ని మొదట ఉపయోగించిన వాగ్గేయకారుడు రామదాసు. 'రామదాసు చరిత్ర' రచయిత సింగిరి దాసు.

### గతంలో వచ్చిన ప్రశ్నలు

1. పొన్నికంటి తెలగన రాసిన అచ్చ తెలుగు కావ్యం?
   1) సౌందరనందం 2) నాగానందం
   3) రాజశేఖర చరిత్ర
   4) యయాతి చరిత్ర
2. తెలుగు సాహిత్యంలో రెండో యుగకర్త?
   1) పాల్కురికి సోమన
   2) నన్నయ 3) తిక్కన
   4) నన్నెచోడుడు
3. మార్కండేయ పురాణాన్ని మారన ఎవరికి అంకితమిచ్చాడు?
   1) మల్ల సైన్య విభుడు
   2) నాగయ గన్న విభుడు
   3) ఎల్లయ సైన్యనాథుడు
   4) నాగయ మేచవిభుడు

**సమాధానాలు**

1) 4; 2) 1; 3) 2.

# హైదరాబాద్ నగర మొదటి మేయర్ ఎవరు?

గ్రూప్స్ తెలంగాణ హిస్టరీ ప్రత్యేకం

## తెలంగాణ వైతాళికులు

హైదరాబాద్ రాష్ట్రం స్వతంత్ర భారతదేశంలో విలీనమయ్యేంత వరకూ నిజాం రాజ్యంలో పౌరహక్కులు అనేక విధాలుగా ఉల్లంఘనకు గురయ్యాయి. జనాభాలో 15 శాతం మాత్రమే ఉన్న ఒక వర్గం 85 శాతం ప్రజలపై ప్రాబల్యం చూపింది. సంస్థానంలో విద్య అంతా 'ఉర్దూ' మాధ్యమంలోనే సాగేది. తెలుగు, కన్నడ, మరాఠా మాతృభాషగా ఉన్నవారందరూ తప్పనిసరిగా ఈ మాధ్యమంలోనే అభ్యసించేవారు. 1918లో స్థాపించిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత, వైద్య, సాంకేతిక విద్య కూడా ఉర్దూ మాధ్యమంలోనే ఉండేది. నాటి తెలంగాణలోని ఎనిమిది తెలుగు జిల్లాల్లో కేవలం 18 మాధ్యమిక పాఠశాలలే ఉండేవి. అనేక గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు లేవు. మాధ్యమిక పాఠశాలల్లోనూ తెలుగును రెండో భాషగా బోధించేవారు. దీంతో అధిక సంఖ్యాక వర్గంలో నూటికి ముగ్గురు కూడా అక్షరాస్యులుగా లేని దయనీయ స్థితి నెలకొంది. మహ్మదీయుల్లో అక్షరాస్యత ఎక్కువగా ఉండేది. చిన్న, పెద్ద ప్రభుత్వ ఉద్యోగాల్లో వారిదే ప్రాబల్యం. సభలు, సమావేశాలు నిర్వహించకుండా 'గస్తీ 53' అనే సర్క్యులర్ ద్వారా అడ్డుకునేవారు. సమావేశాల్లో ఇవ్వాలనుకున్న ఉపన్యాస పాఠాన్ని ముందుగా 'తాలుక్దార్ (జిల్లా కలెక్టర్) ఆమోదించాలి. ఇచ్చిన 'ప్రతి' ప్రకారం ఉపన్యాసం సాగాలి. మార్పు చేర్పులకు తావుండదు.

నిజాం రాజుల నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రాంతం పరిసర ప్రాంతాల కంటే చాలా వెనుకబడి ఉండేది. యూరప్‌లో 18వ శతాబ్దంలోనే అంతమైన 'ఫ్యూడల్ వ్యవస్థ' హైదరాబాద్ సంస్థానంలో 20వ శతాబ్దం మధ్య వరకూ కొనసాగింది. ఈ దుస్థితిని మందుముల నరసింగరావు 'ఏబది సంవత్సరాల హైదరాబాద్' గ్రంథంలో వర్ణించారు. 'బ్రిటిష్ ఇండియా రాష్ట్రాల్లో 1885లో అమల్లోకి తెచ్చిన స్థానిక స్వపరిపాలనా పద్ధతిని హైదరాబాద్ రాజ్యంలో ప్రవేశపెట్టాలని ఆంధ్రమహాసభ వేదిక ద్వారా 1935లో నిజాం ప్రభుత్వాన్ని వేడుకున్నారంటే.. రాజకీయంగా ఇక్కడి ప్రజలు పరిసర రాష్ట్రాల్లో నివసించేవారి కంటే 50 ఏళ్లు వెనుకబడి ఉన్నట్లు గమనించవచ్చు' అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి రాజకీయ అంధకారం నుంచి తెలంగాణ ప్రజలను జాగృతి పరచడానికి, ఆంధ్రమహాసభల ద్వారా సాంఘిక, సాంస్కృతిక, భాషాపరమైన చైతన్యం కలిగించడానికి కొత్వాల్ రాజా బహద్దూర్ వెంకట్రామారెడ్డి, మాడపాటి హనుమంతరావు, కొండా వెంకట రంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు లాంటి ప్రముఖులు కృషి చేశారు. ఫలితంగా హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందింది.

## గ్రంథాలయ ఉద్యమం

1901లో హైదరాబాద్ నగరంలో 'శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం' స్థాపించడం ద్వారా తెలంగాణలో గ్రంథాలయోద్యమానికి నాంది పడింది. ఆ తర్వాత 1904లో హన్మకొండలో 'శ్రీ రాజరాజనరేంద్ర ఆంధ్రభాషా నిలయం' స్థాపించారు. ఈ భాషా నిలయం స్థాపనోత్సవంలో మునగాల రాజా నాయని వెంకట రంగారావు, రావిచెట్టు రంగారావు, మైలవరపు నరసింహశాస్త్రి పాల్గొన్నారు. దీని అభివృద్ధికి మాడపాటి విశేషంగా కృషి చేశారు.

తెలంగాణ ప్రాంతంలో 1914 నాటికి 125 గ్రంథాలయాలు స్థాపించారు. వీటి ద్వారా సాహిత్య, సాంస్కృతిక, వైజ్ఞానిక సభలు, సమావేశాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రజల్లో గొప్ప చైతన్యం తీసుకొచ్చారు. ఈ ఉద్యమ నిర్వహణలో మాడపాటి హనుమంతరావుతో పాటు కొమర్రాజు లక్ష్మణరావు, సురవరం ప్రతాపరెడ్డి, కొండా వెంకట రంగారెడ్డి, ఆదిరాజు వీరభద్రరావు, మునగాల రాజా, బూర్గుల రామకృష్ణారావు, వేలూరి రంగధామనాయుడు మొదలైన వైతాళికుల కృషి ప్రశంసనీయం.

గ్రంథాలయాల స్థాపన వల్ల యువకుల్లో మాతృభాషపై అభిమానం, గౌరవం ఏర్పడ్డాయి. తెలుగు చరిత్ర పరిశోధన పట్ల ఆసక్తి కలిగింది. క్రమంగా తెలంగాణలో ఆంధ్రోద్యమం ప్రారంభమై 1921లో తెలంగాణ అంతటా విస్తరించింది. 1921 నవంబర్ 11, 12 తేదీల్లో 'గౌలీగూడా'లోని 'వివేకవర్ధినీ' థియేటర్‌లో 'నిజాం రాష్ట్ర సంఘ సంస్కరణ సభ' నిర్వహించారు. దీనికి ప్రముఖ సంఘ సంస్కర్త, పుణే మహిళా విశ్వవిద్యాలయ స్థాపకులైన 'మహర్షి ధోండే కేశవ కార్వే' అధ్యక్షత వహించారు. ఆయన తన మాతృభాష మరాఠీలో, ఆ తర్వాత ఇంగ్లిష్‌లో ప్రసంగించారు. ప్రముఖ న్యాయవాది అల్లంపల్లి వెంకట రామారావు తెలుగులో ఉపన్యాసం ప్రారంభించగానే సభలో ఉన్న ఆంధ్రేతరులు అడ్డుపడి గందరగోళం సృష్టించారు. గత్యంతరం లేక అల్లంపల్లి తన ప్రసంగాన్ని మధ్యలోనే ముగించారు. ఈ సంఘటన ఆంధ్ర యువకుల్లో ఆగ్రహావేశాలు కలిగించింది. వెంకట రామారావుకు జరిగిన అవమానం తెలుగు భాషకు, తెలుగు జాతికి జరిగిన అవమానంగా భావించారు. కార్యక్రమం పూర్తి కాకముందే సభలో ఉన్న ఆంధ్ర యువకులంతా అక్కడి నుంచి నిష్క్రమించారు. అదే రోజు (1921 నవంబర్ 12) అప్పటి హైకోర్టు న్యాయవాది 'టేకుమాల్ రంగారావు' ఇంట్లో 11 మంది యువకులు సమావేశమై 'ఆంధ్ర జన సంఘం' స్థాపించారు. తెలంగాణలో ఆంధ్రోద్యమానికి ఇదే ఆరంభం. నిజాం రాష్ట్రంలో ఆంధ్రుల మొదటి ప్రజా సంస్థ ఇదే. మొట్టమొదటి ఆంధ్ర జనసంఘం సమావేశంలో మాడపాటి హనుమంతరావును కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

తెలుగు భాషాభివృద్ధి, తెలుగు చరిత్ర పరిశోధనకు కృషి చేయాలని; ఆంధ్ర బాలబాలికలకు వసతి గృహాలు, వితంతు శరణాలయాలు ఏర్పాటు చేయాలని; స్త్రీ విద్యావ్యాప్తికి బాలికా పాఠశాలలు స్థాపించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సంఘం తీర్మానం ఆధారంగా 1906లో కొమర్రాజు లక్ష్మణరావు, నాయని వెంకట రంగారావు, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు కలిసి 'విజ్ఞాన చంద్రికా మండలి'ని స్థాపించారు. కొమర్రాజు మరణించిన తర్వాత దీని పేరును 'లక్ష్మణ రాయ పరిశోధన మండలి'గా మార్చారు. ఆదిరాజు వీరభద్రరావు అధ్వర్యంలో ఈ సంస్థ 'తెలంగాణా శాసనాలు' అనే గ్రంథం ముద్రించింది.

కొండా వెంకట రంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు హైదరాబాద్ – గౌలీగూడాలో 'బాలసరస్వతీ గ్రంథాలయం', నాంపల్లిలో 'వేమనాంధ్ర భాషా నిలయం' నెలకొల్పారు. హనుమంతరావు వెనుకబడిన వర్గాలు, హరిజనుల్లో చైతన్యం తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. హరిజనుల్లో విద్యావ్యాప్తి కోసం రాయ్‌కిషన్ బారిష్టర్ ఏర్పాటు చేసిన సంఘానికి హనుమంతరావు సహాయ కార్యదర్శిగా సేవలందించారు. 'ఆది హిందూ సాంఘిక సేవా సమితి' కార్యకర్తగా దీనజనాభ్యుదయానికి సేవ చేశారు. 1921లో 'పరోపకారిణీ బాలికా పాఠశాల' ద్వారా తెలంగాణలో మహిళా విద్యాభివృద్ధికి హనుమంతరావు కృషి చేశారు. బాలికలకు వారి మాతృభాషలో ఉన్నత విద్య బోధించడానికి సుల్తాన్ బజార్‌లో తెలుగు, మరాఠీ మాధ్యమాల్లో 'ఖాన్గీ' (ప్రైవేట్ పాఠశాల) స్థాపించారు. ఆ రోజుల్లో ప్రైవేట్ పాఠశాలలు నడపడానికి నిజాం నవాబు అనుమతించేవారు కాదు. హనుమంతరావు నిర్విరామ కృషి, రాజా బహద్దూర్ వెంకట్రామారెడ్డి సహాయ సహకారాలతో నారాయణగూడలో ప్రస్తుతం ఉన్న 'ఆంధ్ర బాలికోన్నత పాఠశాల' అభివృద్ధి చెందింది. మాడపాటి హనుమంతరావు మరణించిన తర్వాత దీనికి 'మాడపాటి హన్మంతరావు బాలికోన్నత పాఠశాల' అని పేరు పెట్టారు.

## మాడపాటి హనుమంతరావు

మాడపాటి హనుమంతరావు 1885 జనవరి 22న కృష్ణా జిల్లా నందిగామ తాలూకా పోకునూరు గ్రామంలో జన్మించారు. తండ్రి వెంకటప్పయ్య, తల్లి వెంకట సుబ్బమ్మ. హనుమంతరావు అయిదేళ్ల వయసులో ఉన్నప్పుడే తండ్రి మరణించారు. దీంతో ఆయన సూర్యాపేటలో తన మేనమామ జమలాపురం వెంకట్రావు పర్యవేక్షణలో విద్యాభ్యాసం చేశారు. వెంకట్రావు తహశీల్దార్ ఆఫీసులో 'పేష్కారు'గా పని చేసేవారు. ఉద్యోగరీత్యా ఆయన సూర్యాపేట, జడ్చర్ల, నల్గొండకు బదిలీ కావడంతో.. మాడపాటి ఆయా ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేశారు. హనుమంతరావు 1898లో ఉర్దూ మిడిల్ పరీక్షలో, 1900లో ఇంగ్లిష్ మిడిల్ క్లాసులో, 1903లో వరంగల్ హై స్కూల్ నుంచి మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లిష్, ఉర్దూతో పాటు పారశీకం, తెలుగు, సంస్కృత భాషల్లోనూ పట్టు సాధించారు. 1904లో హన్మకొండలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో 'మీర్ మున్షీ' ఉద్యోగంలో చేశారు. తర్వాత హైదరాబాద్‌లో 'లా' చదివి 'సిరస్తెదారు'గా విధులు నిర్వహించారు. 1917లో ఉద్యోగానికి రాజీనామా చేసి న్యాయవాద వృత్తి చేపట్టారు. 1941లో తన 56వ ఏట న్యాయవాద వృత్తిని విడిచిపెట్టి పూర్తిగా ప్రజా సేవకు అంకితమయ్యారు.

## మాడపాటి సాహిత్య సేవ

హన్మంతరావు ఉత్తమ శ్రేణి రచయిత, కవి, సాహితీవేత్త, పండితుడు, బహు భాషా కోవిదుడు. హనుమంతరావు సహాయంతో బుక్కపట్నం రామానుజాచార్యులు అనే న్యాయవాది 'తెలంగాణా పత్రిక'ను ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వంలో వెలువడిన 'గోలకొండ', వద్దిరాజు సీతారామచంద్రరావు సంపాదకత్వంలో వచ్చిన 'తెలుగు పత్రిక', సబ్నవీసు వెంకట రామనరసింహారావు సంపాదకత్వంలో వచ్చిన 'నీలగిరి' మొదలైన పత్రికల్లో హనుమంతరావు అనేక వ్యాసాలు రాశారు. 'ముషీరె దక్కన్' అనే ఉర్దూ పత్రికలోనూ వ్యాసాలు రాశారు.

**రచనలు:** నిజాం రాష్ట్ర ఆంధ్రులు, వర్తక స్వాతంత్ర్యం, వెట్టిచాకిరీ, మద్యపానం, గ్రంథాలయాలు, మన వాక్ స్వాతంత్ర్యం, ఋణబాధ నివారణ, మన విద్యా సమస్యలు, వ్యవసాయకులకు కొన్ని సూచనలు, గస్తీ నిషాన్ 53 వివరణ, జనపరిగణ వృత్తాంతం (1921–1931), నిజాం రాష్ట్ర ఆంధ్రుల అభివృద్ధి మార్గాలు, మొహతర్ఫా, న్యాయస్థానాలు, దేశభాషలు.

మాడపాటి ప్రసిద్ధ ఆంగ్ల గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. మొదట బంకించంద్ర ఛటర్జీ బెంగాలీ నవల 'ఆనందమఠం'ను అనువాదం చేశారు, కానీ ప్రచురించలేదు. 1911లో 'గారిబాల్డీ' జీవిత చరిత్ర రచించారు. ఇది అచ్చవలేదు. 1927లో 'రోమన్ సామ్రాజ్య చరిత్రం', 'క్షేత్ర కాలపు హిందార్యులు' ప్రచురించారు. చింతామణి వైద్య రాసిన 'మహాభారత సమీక్ష' అనే గ్రంథంలోని వ్యాసాలను అనువదించారు. ఈ వ్యాసాలను 'సుజాత', 'ఆంధ్రభారతీ', 'దేశబంధు' పత్రికల్లో ప్రచురించారు. హృదయశల్యం, రాణి సారంధా, ఎవరికి, ముసలిదాని యుసురు, ఆత్మార్పణ, ఎవరి తప్పు, న్యాయమా?, నిజమేనా?, ఇంకా కావలసినదేమిటి? మొదలైన కథలు సుజాత, కృష్ణాపత్రికల్లో ప్రచురించారు. 1911లో ఈయన రచించిన 'కథాసంపుటి' అనే ఏడు కథలతో 'మల్లికా గుచ్ఛము' పుస్తకాన్ని మచిలీపట్నానికి చెందిన 'సరస్వతీ నికేతనం' ప్రచురించింది. హనుమంతరావు 'నిజాం రాష్ట్రంలో రాజ్యాంగ సంస్కరణలు' రచించారు. ఇది హైదరాబాద్ ప్రజా పరిషత్ ఏర్పాటు చేసిన ఒక కమిటీ సమర్పించిన నివేదిక. నిజాం ప్రభుత్వం 'రాజ్యాంగ సంస్కరణలు' అంశంపై కమిటీని నియమించింది. ఈ కమిటీకి హైదరాబాద్ ప్రజల పక్షాన అభిప్రాయాలు తెలపడానికి ఉద్దేశించిన ఒక సంఘానికి మాడపాటి అధ్యక్షుడిగా వ్యవహరించారు. దీనికి సంబంధించి ఒక నివేదిక సమర్పించారు.

- 1951లో హైదరాబాద్ నగర పురపాలక సంఘానికి మాడపాటి హనుమంతరావు 'ప్రథమ మేయరు'గా ఎన్నికయ్యారు. 1954 వరకు ఈ పదవిలో కొనసాగారు.
- 1952లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థిగా మెదక్ జిల్లా గజ్వేల్ నియోజక వర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టులు గెలిచారు.
- 1952లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ లభించింది. బూర్గుల రామకృష్ణారావు నాయకత్వంలో తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడింది.
- 1955లో కేంద్ర ప్రభుత్వం హనుమంతరావును పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. ఈ బిరుదు అందుకున్న తెలుగు వారిలో మాడపాటే ప్రథములు.
- మాడపాటి హనుమంతరావుకు 1956లో ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.
- 1958లో శాసన సభ్యుల నియోజక వర్గం నుంచి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. శాసన మండలి చైర్మన్‌గా పని చేశారు. 1958 నుంచి 1964 వరకు శాసన మండలి కార్యక్రమాలను హుందాగా, నిష్పక్షపాతంగా నిర్వహించి అందరి మన్ననలను పొందారు.
- హనుమంతరావు రాసిన ప్రాచీనాంధ్ర నగరాలు, రాజకీయ పరిజ్ఞానం, తెలంగాణాలో – ఆంధ్రోద్యమం (రెండు భాగాలు) గ్రంథాలను 'ఆంధ్ర చంద్రికా గ్రంథమాల' ప్రచురించింది.
- మాడపాటి హనుమంతరావు మేనమామ కూతురు అన్నపూర్ణమ్మను వివాహం చేసుకున్నారు. ఈమె 1917లో మరణించారు. ఆ తర్వాత మాణిక్యమ్మతో వివాహమైంది. ఈమె 'సిరిసిల్ల'లో జరిగిన 'ఆంధ్ర మహిళా సభకు' అధ్యక్షత వహించారు. మాడపాటి 1970 నవంబర్ 11న హైదరాబాద్‌లో మరణించారు.

# మల్కిభరాముడిగా పేరొందిన కుతుబ్‌షాహీ రాజు?

**గ్రూప్స్ తెలంగాణ హిస్టరీ ప్రత్యేకం**

## కుతుబ్‌షాహీ యుగం

**కు**లీకుతుబ్‌షా తన బంధువులతో కలసి మధ్య ఆసియా నుంచి దక్కన్‌కు వలస వచ్చాడు. ఇతడు బహమనీ సుల్తాన్ మహమూద్ షా (1482–1518) కొలువులో చేరి సేనాపతి అయ్యాడు. ఆ సమయంలో ఇతడు తెలంగాణ ప్రాంతంలో దోపిడీ దొంగలను అణచివేశాడు. ఎదురు తిరిగిన సామంతులను దారిలోకి తెచ్చాడు. 1487లో బహమనీ రాజ్యంలో దక్కనీ, అఫాకీ(స్థానికేతర)ల మధ్య ఘర్షణలు తలెత్తాయి. కులీ వీటి నుంచి సుల్తాన్‌ను రక్షించాడు. గోవా పాలకుడైన బహదూర్ జిలానీ (1493) సుల్తాన్‌పై తిరుగుబాటు చేశాడు. ఈ తిరుగుబాటును అణచివేసే ప్రయత్నంలో నాటి తెలంగాణ పాలకుడైన కుతుబ్ ఉల్‌ముల్క్ దకానీ మరణించాడు. దీంతో మహమూద్ షా ఆ బాధ్యతను కులీకుతుబ్‌షాకు అప్పగించాడు. తిరుగుబాటును కులీ పూర్తిగా అణచి వేశాడు. దీంతో మహమూద్‌షా అతడికి కుతుబ్ ఉల్‌ముల్క్ బిరుదునిచ్చి 1496లో గోల్కొండ జాగీర్‌దార్‌గా నియమించాడు. కులీకుతుబ్‌షా 1518లో స్వతంత్రం ప్రకటించుకొని తెలంగాణ ప్రాంతాన్ని పాలించాడు. గోల్కొండను కాకతీయుల కాలంలో నిర్మించారు. దీన్ని గతంలో మంగళారం అని పిలిచేవారు. కులీ స్వతంత్రంగా పాలన చేపట్టిన తొలినాళ్లలో మెదక్ జిల్లా కోహిర్ నుంచి ఓరుగల్లు వరకు మాత్రమే ఇతడి పాలనలో ఉండేది. ఓరుగల్లు నుంచి తూర్పు తీరం వరకు ఉన్న ప్రాంతాన్ని షితాబ్‌ఖాన్ (సీతాపతిరాజు) పాలించేవాడు. ఇతడు గజపతుల సామంతుడు. షితాబ్‌ఖాన్ 1504లో ఓరుగల్లు కోటను కైవసం చేసుకున్నాడు. ఇతడు స్వతంత్రంగా ఓరుగల్లు రాజ్యపాలన చేపట్టాడు. ఇతడి మంత్రి ఎనుములపల్లి పెద్దనామాత్యుడు. చరిగొండ ధర్మన్న అనే కవి పెద్దనామాత్యుడి వద్ద ఆశ్రయం పొందాడు. ధర్మన్న రచించిన చిత్రభారతంలో షితాబ్‌ఖాన్ ప్రశంస కనిపిస్తుంది. వరంగల్, ఖమ్మం మెట్టు, నల్లగొండ ప్రాంతాలు షితాబ్‌ఖాన్ రాజ్యంలో భాగంగా ఉండేవి. కులీకుతుబ్‌షా ఓరుగల్లుపై దాడి చేసి ఇతణ్ని సంహరించాడు.

### రాజ్య విస్తరణ

రాచకొండ, పానుగల్లు, ఘనపురం (మహబూబ్‌నగర్), దేవరకొండ, నల్లగొండ, ఉర్లుగొండ, ఉండ్రుగొండ, అనంతగిరి దుర్గాధిపతులు స్వతంత్రంగా పరిపాలించేవారు. కృష్ణదేవరాయల మరణానంతరం (1529) కులీకుతుబ్‌షా ఈ దుర్గాలను జయించి రాజ్యాన్ని విస్తరించాడు. తర్వాత కరీంనగర్ జిల్లాలో కివాం ఉల్ ముల్క్‌ను ఓడించాడు. ములంగూర్, ఎల్గందుల, రామగిరి కోటలను స్వాధీనం చేసుకున్నాడు. ఆదిల్‌షాతో యుద్ధం చేసి కోవిలకొండను ఆక్రమించాడు. హరిచంద్ తిరుగుబాటును అణచి నల్లగొండను వశం చేసుకున్నాడు. తర్వాత కృష్ణానదీ తీరం వరకు రాజ్యాన్ని విస్తరించాడు. కొండపల్లి, ఇంద్రకొండ, ఏతగిరి, దుర్గాధీశులను ఓడించాడు. దీంతో కృష్ణా, గోదావరి నదుల మధ్య ఉన్న తీరాంధ్ర కూడా ఇతడి పాలనలోకి వచ్చింది. కులీకుతుబ్‌షా కవి పండితులను ఆదరించాడు. ఇతడికి ఆరుగురు కుమారులు. చివరి వాడైన ఇబ్రహీం కుతుబ్‌షాను దేవరకొండ పాలకుడిగా నియమించాడు.

యువరాజు, పెద్ద కుమారుడైన హైదర్ ముందే మరణించాడు. రెండో కుమారుడైన కుతుబుద్దీన్ యువరాజు అయ్యాడు. కానీ రాజకీయాల పట్ల శ్రద్ధ పెట్టలేదు. మిగతా ముగ్గురు తండ్రి బతికుండగానే సింహాసనాన్ని ఆకాంక్షించారు. నాలుగో కుమారుడైన అబ్దుల్ కరీం తిరుగుబాటు చేశాడు. ఇతడు బీజాపూర్ వెళ్లి సుల్తాన్‌తో సంప్రదింపులు జరిపాడు. గోల్కొండను ముట్టడించాలని భావించాడు. ఆ ప్రయత్నాల్లోనే మరణించాడు. కులీకుతుబ్‌షా మూడో కుమారుడైన జంషీద్, అయిదో కుమారుడైన దౌలత్ వారసత్వం కోసం కలహించుకున్నారు. దీంతో కులీకుతుబ్‌షా జంషీద్‌ను గోల్కొండలో, దౌలత్‌ను భువనగిరిలో బంధించాడు. జైలు నుంచి తప్పించుకున్న జంషీద్ తండ్రిని హత్య చేశాడు. సోదరుడైన కుతుబుద్దీన్‌ను చిత్రహింసలకు గురి చేసి జైల్లో ఉంచాడు. అనంతరం సింహాసనాన్ని ఆక్రమించాడు. ఇతడు రాజ్యాన్ని విస్తరించలేదు. కానీ తన రాజ్య భాగాలను కోల్పోలేదు.

### మల్కిభరాముడు

కులీ ఆరో కుమారుడు ఇబ్రహీం కుతుబ్‌షా (1550–80). ఇతడు విజయనగర రాజుల సాయంతో సింహాసనాన్ని ఆక్రమించాడు. కవి పండితులను ఆదరించి మల్కిభరాముడిగా పేరొందాడు. ఇతడు విజయనగరంలో ఏడేళ్లపాటు శరణార్థిగా ఉన్నాడు. వారి సహాయంతోనే సింహాసనాన్ని ఆక్రమించాడు. కానీ వారి పతనానికే కారణమయ్యాడు. బీజాపూర్, అహ్మద్‌నగర్, గోల్కొండ, విజయనగర రాజులు దక్కన్‌పై ఆధిపత్యం కోసం ప్రయత్నించారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇబ్రహీం తళ్లికోట యుద్ధంలో విజయనగర రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చింది. ఈ యుద్ధంలో ఓటమి వల్ల విజయనగర సామ్రాజ్యం పతనావస్థకు చేరింది. దీంతో ఇబ్రహీం కుతుబ్‌షా తీరాంధ్రను జయించడానికి మార్గం సుగమమైంది. ఇతడు 1571లో రాజమండ్రి, దాని పరిసర ప్రాంతాలను జయించాడు. 1579లో కొండవీటిని స్వాధీనం చేసుకున్నాడు. తర్వాత వినుకొండ, ఖమ్మం దుర్గాలను, కసింకోటను వశం చేసుకున్నాడు.

ఇబ్రహీం కుతుబ్‌షా తన పాలనా కాలంలో హుస్సేన్‌సాగర్, ఇబ్రహీం పట్నం చెరువులను తవ్వించాడు. ఇబ్రహీంబాగ్, పూల్‌బాగ్, లంగర్ (భిక్షా గృహాలు)ను ఏర్పాటు చేశాడు. మూసీ నదిపై పురానాపూల్ వంతెనను నిర్మించాడు.

ఇబ్రహీం మరణానంతరం మహమ్మద్ కులీ కుతుబ్‌షా (1580–1612) అధికారం చేపట్టాడు. ఇతడు 14వ ఏట రాజ్యానికొచ్చాడు. ఇతడు ఇబ్రహీం, భాగీరథిల సంతానం. దక్కన్ ముస్లింల సహకారంతో అశ్వారావు చేసిన కృషి వల్ల మహమ్మద్ కులీ అధికారంలోకి వచ్చాడు. ఇతడు కవి అయినప్పటికీ రాజ్య విస్తరణలో అలక్ష్యం ప్రదర్శించలేదు. దక్షిణాన పెనుగొండ, గండికోటలను జయించాడు. తూర్పున శ్రీకాకుళం వరకు రాజ్యాన్ని విస్తరించాడు. అనేక తిరుగుబాట్లను అణచివేశాడు. 1592లో రాజధానిని గోల్కొండ నుంచి హైదరాబాద్‌కు మార్చాడు. ఇదే సమయంలో మొగలులు విజృంభించి 1590 నాటికి ఉత్తర భారతాన్నంతా ఆక్రమించారు.

అనంతరం వారు దక్కన్‌పై దృష్టి సారించి అహ్మద్‌నగర్‌ను వశపర్చుకున్నారు. ఈ ప్రభావం మహమ్మద్ కులీపై కూడా పడింది. ఎన్నో రకాల ఒత్తిళ్లను ఎదుర్కొన్నప్పటికీ ఇవేవీ కులీ కళాపోషణను ప్రభావితం చేయలేదు. తన ప్రియురాలైన భాగమతి పేరు మీద భాగ్యనగరాన్ని నిర్మించాడు. కులీ ఆమెకు హైదర్ మహెబ్ అనే పేరు పెట్టాడు. దీంతో భాగ్యనగరం హైదరాబాద్‌గా వ్యవహారంలోకి వచ్చింది.

ఇతడు చార్మినార్ (1591), చార్‌కమాన్ (1592), జామామసీద్ (1597–1598)లను నిర్మించాడు. దారుల్ షిఫా, దాద్ మహల్, ఖుదాదాద్ మహల్, నద్ది మహల్‌లను నిర్మించాడు. భాగెమహమ్మది, బన్నత్ ఘాట్, కోహినూర్ తదితర నిర్మాణాలు చేపట్టాడు. ఇవన్నీ ఇతడి కళాభిరుచికి నిదర్శనం.

కులీ మరణం తర్వాత అతడి అల్లుడయిన సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా(1612–26) సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడు మొగలులతో సఖ్యతగా వ్యవహరించాడు. ఇతడి కాలంలోనే డచ్చివారు, బ్రిటిషర్లు తీరాంధ్ర వెంట వర్తక స్థావరాల్ని నెలకొల్పారు. మహమ్మద్ కుతుబ్‌షా ఖైరతాబాద్ మసీద్‌ను నిర్మించాడు. మక్కా మసీదు నిర్మాణానికి పునాది వేశాడు. 1624లో ఈద్గాను నిర్మించాడు. అమ్మాన్ భవనం, నబీ బాగ్ కూడా ఇతడి కాలం నాటివే.

### పతనం ఆరంభం..

మహమ్మద్ తర్వాత అతడి పెద్ద కుమారుడైన అబ్దుల్లా కుతుబ్‌షా(1626–72) రాజ్యానికి వచ్చాడు. ఇతడు మొగలుల నుంచి స్వతంత్రతను నిలబెట్టుకోలేకపోయాడు. దక్కన్‌లో మొగలులను ఎదిరించిన మలికంబర్ 1626లో, బీజాపూర్ సుల్తాన్ ఇబ్రహీం ఆదిల్ షా 1627లో మరణించారు. వీరి మరణంతోపాటు కొన్ని ఇతర కారణాల వల్ల దక్కన్‌పై మొగలుల దండయాత్రకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి.

మొగల్ చక్రవర్తి షాజహాన్ 1636లో గోల్కొండపై దండెత్తాడు. అబ్దుల్లా కుతుబ్‌షా అతడితో సంధి చేసుకుని మొగలుల ఆధిపత్యాన్ని అంగీకరించాడు. నాటి నుంచి కుతుబ్‌షాహి రాజ్య క్షీణదశ ప్రారంభమైంది. అబ్దుల్లా ఒకవైపు సామంతుడిగా ఉంటూనే కర్ణాటక రాజ్యంపై ఆధిపత్యం కోసం ప్రయత్నించాడు. తన సేనాని మహ్మద్ సయీద్ మీర్‌జుంలాను 1645లో కర్ణాటకపై దండయాత్రకు పంపాడు. ఫలితంగా కర్ణాటక రాజ్య తూర్పు భాగాలు అబ్దుల్లా రాజ్యంలో భాగమయ్యాయి. 1653లో విశాఖపట్టణం సుల్తాన్ వశమైంది. తీరాంధ్ర గోల్కొండ సామ్రాజ్యంలో విలీనమైంది. ఈ విజయాలతో విదేశీ వర్తకుల వ్యాపార స్థావరాలు గోల్కొండ రాజ్య పరిధిలోకి వచ్చాయి. దీంతో వారికి గోల్కొండ రాజ్యంతో సంబంధాలు ఏర్పడ్డాయి.

కర్ణాటక విజయాలతో అబ్దుల్లా సేనాని మహమ్మద్ సయీద్‌లో అత్యాశ మొదలైంది. ఇతడు తిరుగుబాటు చేసి స్వతంత్రం ప్రకటించుకున్నాడు. దక్కన్ సుబేదార్, షాజహాన్ కుమారుడైన ఔరంగజేబుకు చాడీలు చెప్పాడు. అతడి మాటలు నమ్మిన ఔరంగజేబు 1656లో గోల్కొండపై దండెత్తాడు. అబ్దుల్లా కుతుబ్‌షా అతి కష్టం మీద ఔరంగజేబుతో సంధి చేసుకున్నాడు. కుతుబ్‌షా తన రెండో కుమార్తెను ఔరంగజేబు కుమారుడైన మహమ్మద్ సుల్తాన్‌కు ఇవ్వడానికి అంగీకరించాడు. మహమ్మద్‌ను తన వారసుడిగా ప్రకటించడానికి, కోటి హొన్నులు కప్పం కట్టడానికి అబ్దుల్లా ఒప్పుకున్నాడు. దీంతో గోల్కొండలో మొగల్ అధికారుల ఆధిపత్యం పెరిగింది. ఫలితంగా గోల్కొండ రాజ్యం తన ప్రాభవాన్ని కోల్పోయింది. ఈ సంక్షోభాన్ని అదనుగా భావించిన ఐరోపా కంపెనీలు కుతుబ్‌షాహీల పట్ల అవిధేయంగా ప్రవర్తించాయి. సంక్షోభానంతరం అబ్దుల్లా వారిని దారిలోకి తెచ్చుకున్నాడు.

### తానీషా పాలన

1672లో అబ్దుల్లా మరణించడంతో వారసత్వ వివాదం ఏర్పడింది. అనూహ్య పరిస్థితుల్లో అబుల్‌హసన్ తానీషా (1672–87) కుతుబ్‌షాహీ రాజ్య వారసుడయ్యాడు. తానీషా సుల్తాన్ పదవిని చేపట్టగానే ఔరంగజేబుకు అనేక కానుకలు పంపాడు. మొగలులకు సామంతుడిగా ఉండేందుకు అంగీకరించాడు. ఇందుకు ఔరంగజేబు ఒప్పుకున్నాడు. కానీ తానీషా శివాజీకి సహాయపడకూడదని, పేష్కను సమయానికి చెల్లించాలని షరతులు విధించాడు. మొగలులతో ఎప్పటికైనా ప్రమాదమేనని తానీషా భావించాడు. అందుకే రాజ్యాన్ని పటిష్టం చేసే పనిలో నిమగ్నమయ్యాడు. తాను అధికారంలోకి రావడానికి తోడ్పడిన ముజఫర్‌ను మీర్ జుమ్లా (ప్రధానమంత్రి)గా నియమించాడు. కానీ అతడు అన్ని వ్యవహారాల్లో తలదూర్చేవాడు. అది సహించని తానీషా ముజఫర్‌ను తొలగించాడు. హనుమకొండకు చెందిన మాదన్నను ప్రధానిగా, అక్కన్నను సర్వసైన్యాధ్యక్షుడిగా నియమించాడు. మాదన్న రాజ్య వ్యవహారాలను చక్కదిద్దాడు. కర్ణాటక ప్రాంతంలో పాశ్చాత్య వర్తకులు సృష్టించిన అలజడులను అణచివేశాడు. తిరుగుబాటుదారులపై కఠిన చర్యలు తీసుకున్నాడు. ఉన్నత పదవుల నుంచి స్థానికేతరులను తొలగించి స్థానికులను నియమించాడు. నీటి వనరుల నిర్మాణాలు చేపట్టి వ్యవసాయభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాడు. దళారీలను తొలగించి రైతులపై జరిగే దౌర్జన్యాలను అరికట్టాడు. గనులను పునరుద్ధరించి రాజ్య సంపదను పెంచాడు.

### ఔరంగజేబు దండయాత్ర

ఇదే సమయంలో ఔరంగజేబు దక్కన్ రాజ్యాలన్నింటినీ నిర్మూలించడానికి ఉద్యుక్తుడయ్యాడు. మొగలుల నుంచి రాజ్యాన్ని రక్షించుకోవడానికి తానీషా 1677లో శివాజీతో సంధి చేసుకున్నాడు. ఈ సంధి కుదరడంలో అక్కన్న మాదన్నలు ముఖ్య పాత్ర పోషించారు. ఇది ఔరంగజేబు ఆగ్రహానికి కారణమైంది. కొంత కాలానికి శివాజీ మరణించాడు. దీంతో ఔరంగజేబు అదను చూసుకొని 1685లో గోల్కొండపై దండెత్తాడు. మొగలు సైన్యానికి ఔరంగజేబు కుమారుడైన షా ఆలం నాయకత్వం వహించాడు.

మొదట గోల్కొండకే విజయం లభించింది. కానీ సేనానుల నమ్మక ద్రోహంతో గోల్కొండ ఓడిపోయింది. తప్పనిసరి పరిస్థితుల్లో తానీషా మొగలులతో సంధి చేసుకున్నాడు. ఈ సంధి ప్రకారం పాత బకాయిల కింద మొగలులకు కోటి హొన్నులు చెల్లించాలి. ఏటా రెండు లక్షల హొన్నుల కప్పం చెల్లించాలి. మల్ఖేడు, సేడం ప్రాంతాలను మొగలులకు అప్పగించాలి. అక్కన్న మాదన్నలను పదవుల నుంచి తొలగించాలి. మొదటి మూడు షరతులను తానీషా అమలు చేశాడు.

కానీ అక్కన్న మాదన్నలను తొలగించడంలో ఆలస్యం చేశాడు. ఇది సహించని ముస్లిం సర్దార్లు 1686 మార్చి 24 రాత్రి అక్కన్న మాదన్నలను హత్య చేశారు. వారి తలలను ఔరంగజేబుకు కానుకగా పంపారు. అయినా ఔరంగజేబు సంతృప్తి చెందలేదు. బీజాపూర్ ఆక్రమణ అనంతరం 1687 ఫిబ్రవరి 7న మళ్లీ గోల్కొండపై దండెత్తాడు. ఎనిమిది నెలల హోరాహోరీ యుద్ధం తర్వాత ఒక సేనాని ద్రోహంతో గోల్కొండ మొగలుల వశమైంది. అబుల్ హసన్ తానీషాను బంధించి దౌలతాబాద్ కోటకు తరలించారు. దీంతో కుతుబ్‌షాహీల పాలన అంతరించింది. గోల్కొండ రాజ్యం మొగల్ సామ్రాజ్యంలో భాగమైంది.

# టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2 పేపర్ - 4

## తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం

### తెలంగాణ భావన (1948-70) 'చారిత్రక నేపథ్యం'

1. సమ్మక్క - సారక్క (మేడారం) జాతరలో మొక్కు రూపంలో సమర్పించే పదార్థం?
   1) చక్కెర 2) బెల్లం
   3) నెయ్యి 4) ఇంగువ
2. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేడారం జాతరను రాష్ట్ర పండగగా ప్రకటించిన తేదీ?
   1) 1997 ఫిబ్రవరి 2
   2) 1995 ఫిబ్రవరి 3
   3) 1996 ఫిబ్రవరి 2
   4) 1995 ఫిబ్రవరి 2
3. సమ్మక్క సారక్క జాతరను ఎన్ని సంవత్సరాలకోసారి నిర్వహిస్తారు?
   1) 4 2) 3
   3) 5 4) 2
4. మేడారం జాతరను ఆసియాలో అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తించిన సంస్థ?
   1) సాంస్కృతిక శాఖ 2) ఆమ్నెస్టీ
   3) యునెస్కో 4) ఏదీకాదు
5. తెలంగాణ మాండలికంలో 'గర్జు' అనే పదానికి అర్థం ఏమిటి?
   1) అవసరం 2) సంబరం
   3) సహాయం 4) 1, 2
6. తెలంగాణలో 'సబ్బి రాష్ట్రం' అని ఏ ప్రాంతాన్ని పిలిచేవారు?
   1) ఖమ్మం 2) వరంగల్
   3) కరీంనగర్ 4) నల్లగొండ
7. 'వాణి - నా రాణి' అని పలికిన కవి?
   1) కొరవి గోపరాజు
   2) పిల్లలమర్రి పినవీరభద్రుడు
   3) పొన్నెగంటి
   4) చరికొండ ధర్మన్న
8. తెలంగాణలో 'సదర్' అనే ఉత్సవాన్ని ఏ పండగ సందర్భంగా నిర్వహిస్తారు?
   1) దసరా 2) శివరాత్రి
   3) మొహర్రం 4) దీపావళి
9. షేక్స్పియర్‌కు సమకాలీనుడైన తెలుగు కవి?
   1) పాల్కురికి సోమనాథుడు
   2) బమ్మెర పోతన
   3) వల్లభాచార్యుడు
   4) పింగళి సూరన
10. తెలంగాణ తల్లి విగ్రహానికి ఒక రూపం ఇచ్చినవారు?
    1) బి.వి.ఆర్. చారి 2) ఎక్కా యాదగిరి
    3) టి. గంగాధర్ 4) బి.ఎస్.రాములు
11. తెలంగాణ తల్లి వడ్డాణంలో ఉండే వజ్రం?
    1) కొహినూర్ 2) రూబీ
    3) జాకబ్ 4) ఆరెంజ్
12. 'సమ్మక్క-సారక్క జాతర' ఏ జిల్లాలో జరుగుతుంది?
    1) వరంగల్ 2) నల్లగొండ
    3) ఆదిలాబాద్ 4) కరీంనగర్
13. చందా నర్సయ్యకు ఏ జాతరతో సంబంధం ఉంది?
    1) మేడారం 2) ఏడుపాయల
    3) గొల్లగట్టు 4) కొమరవెల్లి
14. బోనాల పండగలో పూజించే దేవత?
    1) గౌరీదేవి 2) మహంకాళి
    3) లక్ష్మీదేవి 4) పార్వతీదేవి
15. 'కొండరెడ్ల మామిడి కొత్త' ఏ జిల్లాలో ఉంది?
    1) మెదక్ 2) వరంగల్
    3) ఖమ్మం 4) నిజామాబాద్
16. నిజామాబాద్ జిల్లా ఏ కళకు పుట్టినిల్లుగా గుర్తింపు పొందింది?
    1) చిందు భాగవతం
    2) రేలా నృత్యం 3) వీరనాట్యం
    4) మయూరి నృత్యం
17. వరంగల్ జిల్లాలో ప్రాచుర్యం పొందిన నృత్య రూపం ఏది?
    1) చిందు భాగవతం
    2) పేరిణీ శివతాండవం
    3) మయూరి నృత్యం 4) సిద్ధి నృత్యం
18. తెలంగాణలో క్రైస్తవ జనాభా తక్కువగా ఉన్న జిల్లా ఏది?
    1) రంగారెడ్డి 2) ఆదిలాబాద్
    3) మహబూబ్‌నగర్ 4) ఖమ్మం
19. తెలంగాణలో ముస్లిం జనాభా తక్కువగా ఉన్న జిల్లా ఏది?
    1) రంగారెడ్డి 2) మహబూబ్‌నగర్
    3) ఆదిలాబాద్ 4) ఖమ్మం
20. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో హిందువుల శాతం సుమారు ఎంత?
    1) 82.4 2) 78.5
    3) 85.9 4) 80.5
21. తెలంగాణలో ముస్లింల జనాభా శాతం సుమారు ఎంత?
    1) 12.68 2) 9.8
    3) 11.2 4) 10.8
22. తెలంగాణలో క్రైస్తవ జనాభా శాతం సుమారుగా ఎంత?
    1) 2.28 2) 1.27
    3) 3.08 4) 5
23. రాష్ట్రంలో సిక్కులు, బౌద్ధులు, జైనుల జనాభా శాతం సుమారుగా?
    1) 0.25 2) 0.80
    3) 1.27 4) 2
24. 'గుసాడి' నృత్యాన్ని ఏ పండగ సందర్భంగా నిర్వహిస్తారు?
    1) ఉగాది 2) దసరా
    3) సంక్రాంతి 4) దీపావళి
25. 'రుంజ' వాద్య పరికరాన్ని ఏ దేవాలయంలో ఉపయోగిస్తారు?
    1) శివాలయం 2) అమ్మవారి గుడి
    3) వైష్ణవాలయం 4) వినాయకుడి గుడి
26. 'నాగోబా' జాతరను ఏ జిల్లాలో నిర్వహిస్తారు?
    1) కరీంనగర్ 2) ఆదిలాబాద్
    3) నిజామాబాద్ 4) వరంగల్
27. తెలంగాణలో బౌద్ధుల జనాభా తక్కువగా ఉన్న జిల్లా?
    1) ఖమ్మం 2) ఆదిలాబాద్
    3) నల్లగొండ 4) కరీంనగర్
28. తెలంగాణలో బౌద్ధులు ఎక్కువగా ఉన్న జిల్లా?
    1) ఆదిలాబాద్ 2) నల్లగొండ
    3) కరీంనగర్ 4) మెదక్
29. తెలంగాణలో జైనులు తక్కువగా ఉన్న జిల్లా?
    1) కరీంనగర్ 2) ఖమ్మం
    3) మెదక్ 4) నల్లగొండ
30. రాష్ట్ర ప్రభుత్వం 2014లో సమగ్ర కుటుంబ సర్వేను ఏ తేదీన నిర్వహించింది?
    1) ఆగస్టు 17 2) సెప్టెంబర్ 19
    3) జూలై 19 4) ఆగస్టు 19
31. 'ధ్వజమెత్తిన ప్రజ' ఎవరి రచన?
    1) దాశరథి రంగాచార్య
    2) వట్టికోట ఆళ్వారుస్వామి
    3) దాశరథి కృష్ణమాచార్య
    4) కాళోజీ
32. మూగమనసులు చిత్రంలోని 'గోదారి గట్టుంది - గట్టు మీద చెట్టుంది' అనే సినీ గేయాన్ని రచించినవారు?
    1) సి. నారాయణ రెడ్డి
    2) సుద్దాల హనుమంతు
    3) దాశరథి కృష్ణమాచార్య
    4) కాళోజీ
33. 'బుడబుంగ' అనేది ఒక ...?
    1) నీటి తొట్టె 2) ఆహారం
    3) పరికరం 4) పక్షి
34. 'మాయమైపోతున్నడమ్మో మనిషన్నవాడు' అనే ప్రసిద్ధ గేయ రచయిత?
    1) అంపశయ్య నవీన్
    2) గోరటి వెంకన్న
    3) అందెశ్రీ 4) గద్దర్
35. తెలంగాణలో శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
    1) జాన్కమ్ పేట
    2) బడా పహాడ్ 3) కీసరగుట్ట
    4) చాంద్రాయణ గుట్ట
36. షెడ్యూల్డు కులాలు ఎక్కువగా ఉన్న జిల్లా?
    1) కరీంనగర్ 2) ఖమ్మం
    3) ఆదిలాబాద్ 4) నల్లగొండ
37. అక్షరాస్యత పరంగా దేశంలో తెలంగాణ ఎన్నో స్థానంలో ఉంది?
    1) 18 2) 22
    3) 24 4) 25
38. దేశంలో విస్తీర్ణ పరంగా తెలంగాణ స్థానం?
    1) 12 2) 13
    3) 14 4) 15
39. తెలంగాణలో స్త్రీ, పురుష నిష్పత్తి ఎంత?
    1) 968 : 1000 2) 978 : 1000
    3) 988 : 1000 4) 982 : 1000
40. తెలంగాణలో అక్షరాస్యత శాతం ఎంత?
    1) 66.46 2) 64.66
    3) 62.46 4) 65.46
41. తెలంగాణ జనసాంద్రత ఎంత?
    1) 247 2) 307
    3) 347 4) 407
42. తెలంగాణలో గ్రామీణ జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా?
    1) మహబూబ్‌నగర్ 2) ఖమ్మం
    3) ఆదిలాబాద్ 4) రంగారెడ్డి
43. రాష్ట్రంలో తక్కువ మండలాలు ఉన్న జిల్లా (హైదరాబాద్ తర్వాత స్థానం)?
    1) ఆదిలాబాద్ 2) రంగారెడ్డి
    3) నిజామాబాద్ 4) నల్లగొండ
44. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన 'ఝరా సంఘం కేతకి' ఆలయం ఏ జిల్లాలో ఉంది?
    1) ఖమ్మం 2) నల్లగొండ
    3) నిజామాబాద్ 4) మెదక్
45. బిజగిరి షరీఫ్ హజ్రత్ దర్గా ఏ జిల్లాలో ఉంది?
    1) నల్లగొండ 2) రంగారెడ్డి
    3) మెదక్ 4) కరీంనగర్
46. యముడి వద్ద పాపపుణ్యాల చిట్టాను రూపొందించే చిత్రగుప్తుడి ఆలయం ఎక్కడ ఉంది?
    1) కందికల్ 2) కొడంగల్
    3) కొల్లాపూర్ 4) వికారాబాద్
47. 'భీమునిపాత' జలపాతం ఎక్కడ ఉంది?
    1) గోవిందరావుపేట
    2) మట్టపల్లి
    3) సీతానాగారం 4) కొడంగల్
48. పొన్నుకర్ర ఏ కళాకారుడి చేతిలో ఉంటుంది?
    1) యానాది 2) భిక్షుకుంట్లు
    3) జెముకుల 4) పర్ధాన్
49. గోండు జాతి పుట్టుపూర్వోత్తరాలను ఏ కళాకారులు గానం చేస్తూ ప్రదర్శిస్తారు?
    1) పర్ధాన్ 2) యానాది
    3) రంజు 4) జోళి
50. కోయ తెగల్లో మహిళలు చేసే నాట్యం?
    1) గరగళ 2) రేలా
    3) గుసాడి 4) 1, 2
51. కింది వాటిలో 'సప్త గిరుల పట్టణం'గా ప్రసిద్ధి చెందింది ఏది?
    1) ఉంద్రుకొండ 2) దోమకొండ
    3) రాచకొండ 4) దేవరకొండ
52. 'అక్షరస్క' అనే ప్రసిద్ధి చెందిన బౌద్ధ గ్రంథ రచయిత?
    1) ఆర్యదేవుడు 2) అసంగుడు
    3) వసుబంధుడు 4) ధర్మకీర్తి
53. 'ఉజ్జిలి' అనే ప్రసిద్ధి చెందిన జైన క్షేత్రం ఏ జిల్లాలో ఉంది?
    1) వరంగల్ 2) రంగారెడ్డి
    3) నల్లగొండ 4) మహబూబ్‌నగర్
54. 'గండ దీపం' అనేది తెలంగాణలోని ఏ జాతరలో ప్రసిద్ధి చెందింది?
    1) ఏడుపాయల 2) గొల్లగట్టు
    3) మేడారం 4) 1, 2
55. గోల్కొండ కుతుబ్ షాహీల కాలంలో ప్రసిద్ధి చెందిన కళ ఏది?
    1) కలంకారీ 2) మస్లిన్
    3) ఇక్కత్ 4) 1, 2
56. బంగారక్క, పోలిగాడు లాంటి హాస్య పాత్రలు ఏ జానపద కళలో ప్రసిద్ధి?
    1) కీలుగుర్రం
    2) హరికథ
    3) తోలు బొమ్మలాట
    4) యానాది భాగవతం
57. కింద పేర్కొన్న వారిలో దిగంబర కవులకు చెందని వారు?
    1) ఎం. వెంకట్
    2) చెరబండ రాజు
    3) నిఖిలేశ్వర్
    4) పేర్వారం జగన్నాథం
58. ఆర్యదేవుడు రచించిన 'శతు శతకం'పై వ్యాఖ్యానం రాసినవారు?
    1) మైత్రేయుడు 2) కుమారిలభట్టు
    3) వసుబంధుడు 4) బుద్ధగోశుడు
59. కింది వారిలో సాయుధ పోరాట కవులకు చెందని వారు?
    1) రావెళ్ల వెంకట కవి
    2) దవళ శ్రీనివాస రావు
    3) మురహరి రెడ్డి
    4) మందడి కృష్ణారెడ్డి
60. 1418లో 'ఆందోల్ కోట' (మెదక్ జిల్లా)ను నిర్మించి రాజధానిగా చేసుకున్న పాలకుడు?
    1) అనంత రెడ్డి 2) నరసింహా రెడ్డి
    3) వీరా రెడ్డి 4) కేశవ రెడ్డి

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1) 2; | 2) 3; | 3) 4; | 4) 3; |
| 5) 1; | 6) 3; | 7) 2; | 8) 4; |
| 9) 4; | 10) 1; | 11) 3; | 12) 1; |
| 13) 1; | 14) 2; | 15) 3; | 16) 1; |
| 17) 2; | 18) 2; | 19) 4; | 20) 3; |
| 21) 1; | 22) 2; | 23) 1; | 24) 4; |
| 25) 1; | 26) 2; | 27) 1; | 28) 1; |
| 29) 4; | 30) 4; | 31) 3; | 32) 3; |
| 33) 4; | 34) 3; | 35) 4; | 36) 1; |
| 37) 4; | 38) 1; | 39) 3; | 40) 1; |
| 41) 2; | 42) 1; | 43) 3; | 44) 4; |
| 45) 4; | 46) 1; | 47) 3; | 48) 2; |
| 49) 1; | 50) 2; | 51) 4; | 52) 1; |
| 53) 4; | 54) 2; | 55) 1; | 56) 3; |
| 57) 1; | 58) 3; | 59) 4; | 60) 1. |

క్రీ.శ.1262లో పూర్తి రాజ్యభారాన్ని స్వీకరించిన రుద్రమదేవి కాకతీయ సామ్రాజ్యాన్ని సుమారు మూడు దశాబ్దాలపాటు పరిపాలించింది. స్త్రీలు రాజ్యాధికారం చేపట్టడం అరుదైన ఆ కాలంలో.. తండ్రి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రుద్రమదేవి వీరనారిగా, పరిపాలనాదక్షురాలిగా చరిత్రలో నిలిచింది.



# వీరనారి.. పరిపాలనాదక్షురాలు.. రాణి రుద్రమదేవి

గ్రూప్స్ తెలంగాణ హిస్టరీ ప్రత్యేకం

## కాకతీయులు

### గణపతిదేవుడు (క్రీ.శ.1199-1262)

దక్షిణ భారతదేశాన్ని ఏలిన గొప్ప చక్రవర్తుల్లో గణపతిదేవుడు ఒకరు. యాదవ రాజుల చెర నుంచి విడుదలైన గణపతిదేవుడు క్రీ.శ. 1199 నుంచి రాజ్యపాలన చేశాడని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆయన రాజ్యానికి వచ్చినప్పుడు ఆంధ్రదేశ పరిస్థితులు రాజ్య విస్తరణకు అనుకూలంగా ఉన్నాయి. తీరాంధ్రలో గోదావరికి దక్షిణంగా ఉన్న ప్రాంతం చిన్న చిన్న రాజ్యాలుగా చీలిపోయింది. దీంతో గణపతిదేవుడు తీరాంధ్రపై దండెత్తాడు. రెండో రాజేంద్ర చోళుడి కుమారుడైన పృథ్వీశ్వరుడితో యుద్ధం చేశాడు.

క్రీ.శ.1201లో బెజవాడను ఆక్రమించిన కాకతీయ సైన్యం దివి ద్వీపాన్ని ముట్టడించింది. కానీ గణపతిదేవుడు ఆ ద్వీపాన్ని అయ్య వంశ రాజైన అయ్య పినచోడుకు తిరిగి ఇచ్చివేశాడు. అతడి కుమార్తెలైన నారాంబ, పేరాంబలను వివాహమాడాడు. బావమరిదైన జాయపుడికి తన కొలువులో గజసాహిణి అనే పదవిని ఇచ్చాడు. ఈ యుద్ధంతో గోదావరి నుంచి పెన్నా నది వరకు ఉన్న వెలనాటి చోళుల రాజ్యం కాకతీయుల హస్తగతమైంది. నెల్లూరు తెలుగు చోళులతో కాకతీయులకు స్నేహం ఉండేది. ఇది కాకతీయ రాజ్య విస్తరణకు తోడ్పడింది. పృథ్వీశ్వరుడిపై యుద్ధంలో గణపతిదేవుడికి చోడ తిక్కన సహాయం చేశాడు. దీనికి ప్రతిఫలంగా గణపతిదేవుడు నెల్లూరుపై దండెత్తాడు. తమ్ముసిద్ధిని ఓడించి చోడ తిక్కనకు సింహాసనం కట్టబెట్టాడు. ఈ యుద్ధాల వల్ల నెల్లూరు తెలుగు చోళుల రాజ్యంపై కాకతీయుల ఆధిపత్యం ఏర్పడింది.

### కళింగ దండయాత్ర

పృథ్వీశ్వరుడిపై విజయం సాధించిన గణపతిదేవుడు కళింగ దండయాత్రను ప్రారంభించాడు. ఈ దండయాత్ర చేసిన వారిలో రేచర్ల రాజనాయకుడు, ఏరువ తెలుగు చోడ భీముడు ముఖ్యులు. ఉదయగిరి ఆక్రమణ తర్వాత కాకతీయ సైన్యం బస్తర్‌లో ప్రవేశించి చక్రకోటను జయించింది. తర్వాత గోదావరిని దాటి ద్రాక్షారామం చేరింది. కళింగ దండయాత్రతో కాకతీయ సైన్యం ప్రతిష్ట పెరిగింది. కానీ శాశ్వత ప్రయోజనం చేకూరలేదు. కాకతీయుల చేతిలో ఓడిన గాంగ సైన్యం కోల్పోయిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంది.

కమ్మనాడును పరిపాలిస్తున్న కొణిదెన చోళులు గణపతిదేవుణ్ని ఎదిరించి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. తెలుగు చోళరాజు కుమారుడైన ఓబిలిసిద్ధి 'పొత్తపి'ని పరిపాలించేవాడు. కమ్మనాడును జయించాలని గణపతిదేవుడు ఇతణ్ని ఆజ్ఞాపించాడు. ఓబిలిసిద్ధి కొణిదెన చోళులతోపాటు అద్దంకి చక్రనారాయణ వంశ రాజులనూ ఓడించాడు. దీంతో గణపతిదేవుడు ఓబిలిసిద్ధిని కమ్మనాడుకు పాలకుడిగా నియమించాడు. గోదావరి మండలం కాకతీయుల వశమైంది. గణపతిదేవుడు జీవించి ఉన్నంత కాలం కళింగులు మళ్లీ యుద్ధం మాట ఎత్తలేదు.

క్రీ.శ.1248లో నెల్లూరుని పాలించే చోడ తిక్కన మరణించాడు. ఇతడి కుమారుడైన రెండో మనుమసిద్ధి(వీరగండ గోపాలుడు), అతడి దాయాది విజయగండ గోపాలుడి మధ్య రాజ్యం కోసం తగాదా వచ్చింది. ఈ పరిస్థితుల్లో రెండో మనుమసిద్ధి గణపతిదేవుడి సహాయం కోరాడు. మహాకవి తిక్కన సోమయాజితో రాయబారం పంపాడు.

దీంతో గణపతిదేవుడు సామంతభోజుని నాయకత్వంలో తన సైన్యాన్ని పంపాడు. గణపతి దేవుడు స్వయంగా నెల్లూరు వెళ్లి మనుమసిద్ధిని సింహాసనంపై అధిష్ఠింపజేశాడు. ఆ తర్వాత కాకతీయ సైన్యం ద్రావిడ మండలంలో ప్రవేశించింది. పళైయూరు(తంజావూరు జిల్లా) యుద్ధంలో విజయగండ గోపాలుడిని, కర్ణాటక సైన్యాన్ని ఓడించింది. ఈ విజయాలతో కాకతీయ సామ్రాజ్యం దక్షిణదేశంలో కాంచీపురం వరకు విస్తరించింది.

క్రీ.శ.1263లో జరిగిన ముత్తుకూరు యుద్ధం మినహా తన జీవిత కాలంలో గణపతి దేవుడు అపజయం పొందలేదు. క్రీ.శ.1199 నుంచి క్రీ.శ.1262 వరకు అఖిలాంధ్ర సామ్రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యం కిందికి తెచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు. ఓరుగల్లు కోట నిర్మాణాన్ని పూర్తి చేసి రాజధానిని ఓరుగల్లుకు మార్చాడు. గణపతిదేవుడికి ఇద్దరు కూతుళ్లు రుద్రమదేవి, గణపాంబ. రుద్రమదేవి గణపతి దేవుడి కూతురని కొలనుపాక, పానగల్లు శాసనాలు తెలుపుతున్నాయి. గణపతి దేవుడు రాజకీయ చతురతతో రుద్రమదేవిని తూర్పు చాళుక్య వంశ రాజు వీరభద్రుడికిచ్చి వివాహం చేశాడు. గణపాంబను కోట వంశ రాజైన బేతనకిచ్చి వివాహం చేశాడు.

### రుద్రమదేవి (క్రీ.శ.1262-1289)

గణపతిదేవుడు రుద్రమదేవిని క్రీ.శ.1259 లోనే రాజప్రతినిధిగా నియమించినప్పటికీ.. క్రీ.శ.1262లో పూర్తి రాజ్య భారాన్ని అప్పగించాడు. అయితే క్రీ.శ.1269లో గణపతిదేవుడు మరణించిన తర్వాత రుద్రమదేవి కాకతీయ రాజ్య కిరీటాన్ని ధరించింది. గణపతి దేవుడు రుద్రమాంబను రాణిని చేయడం నచ్చని కొంత మంది సామంత రాజులు, రాజబంధువులు ఆమెపై తిరుగుబాటు చేశారు. రుద్రమాంబ సవతి సోదరులైన హరిహర దేవుడు, మురారి దేవుడు ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. రుద్రమాంబ వారిని ఓడించి, మరణ శిక్ష విధించినట్లు 'ప్రతాపరుద్ర చరిత్ర' ద్వారా తెలుస్తోంది. కాయస్థరాజులైన జన్నిగదేవుడు, త్రిపురారి, వెలమనాయకుడైన ప్రసాదిత్యుడు, మల్యాల గుండియ నాయకుడు తదితరుల మద్దతుతో రుద్రమదేవి సింహాసనం దక్కించుకుంది. కాకతీయ రాజ్యంలో తిరుగుబాటు జరిగిన సమయంలో కళింగరాజు మొదటి నరసింహుడు గోదావరి మండలంపై దండెత్తి చాలా ప్రాంతాన్ని ఆక్రమించాడు. అనంతరం అతడి కుమారుడు గజపతి మొదటి వీరభానుదేవుడు ఒడ్డాది మత్స్యదేవుడితో కలిసి వేంగిపై దండెత్తాడు. పోతినాయకుడు, పోలినాయకుడు అనే సేనానుల నాయకత్వంలో రుద్రమదేవి ఈ దండయాత్రను ఎదుర్కొంది. గోదావరి తీరంలో జరిగిన భీకర యుద్ధంలో కళింగులను ఓడించిన కాకతీయ సేనానులు గజపతి మత్తమాతంగ సింహ, ఒడ్డియ రాయమర్ధన బిరుదులు పొందారు.

తర్వాతి కాలంలో యాదవ మహాదేవుడు కాకతీయ రాజ్యంపై దండెత్తాడు. ఓరుగల్లు కోటను 15 రోజులు ముట్టడించాడు. రుద్రమదేవి అతడితో భీకరంగా పోరాడింది. మహాదేవుడికి చెందిన మూడు లక్షల సేవణ కాల్బలాన్ని, ఒక లక్ష అశ్విక దళాన్ని నాశనం చేసింది. మహాదేవుడు ఓడిపోయి పారిపోగా రుద్రమాంబ అతణ్ని దేవగిరి వరకు వెంటాడింది. యాదవ మహాదేవుడు కోటి సువర్ణాలను నష్టపరిహారంగా ఇచ్చి సంధి చేసుకున్నాడు. ఈ సొమ్మును రుద్రమాంబ తన సేనానులకు పంచిపెట్టింది. రుద్రమదేవి దేవగిరి వద్ద విజయస్తంభం నాటిందని 'ప్రతాపరుద్ర చరిత్ర' గ్రంథం ద్వారా తెలుస్తోంది. అయితే 'హేమాద్రి వ్రత ఖండం' మాత్రం రుద్రమదేవిని మహాదేవుడు ఓడించాడని తెలుపుతోంది. కానీ 'ప్రతాపరుద్ర చరిత్ర' కథనంలో యుద్ధంలో చనిపోయిన సేవణుల సైనిక సంఖ్య మినహా మిగతావన్నీ నిజాలేనని శాసనాలు, నాణేలు బలపరుస్తున్నాయి. నల్గొండ జిల్లా పానుగల్లులోని ఛాయా సోమనాథుడికి భూమిని దానం చేసిన సారంగపాణి దేవుడు రుద్రమదేవి సామంతుడు. ఇతడు యాదవ మహాదేవుని పినతండ్రి. ఇతడు సామంతుడు కావడం మహాదేవుని ఓటమిని సూచిస్తోంది. బీదర్ ప్రాంతాన్ని రుద్రమ కాకతీయ రాజ్యంలో చేర్చుకోవడం కూడా ఆమె విజయాన్నీ, మహాదేవుడి ఓటమినీ సూచిస్తోంది.

కడప మార్జవాడి రాజ్యంలో కాయస్థ జన్నిగదేవుడి తర్వాత అతని పెద్ద కుమారుడు త్రిపురారిదేవుడు, తర్వాత అతడి తమ్ముడు అంబదేవుడు కాకతీయుల సామంతులుగా పాలించారు. క్రీ.శ.1272లో రాజ్యానికొచ్చిన కాయస్థ అంబదేవుడు రుద్రమదేవిని ఎదిరించి స్వతంత్ర కాయస్థ రాజ్య నిర్మాణానికి పూనుకున్నాడు. రుద్రమదేవి మల్లికార్జున సేనాని నాయకత్వంలో సైన్యాన్ని నడిపింది. ఈ యుద్ధంలో రుద్రమ జయించిందనీ, మరణించిందనీ భిన్న కథనాలున్నాయి. రుద్రమదేవి క్రీ.శ.1289లో మరణించినట్లు నకిరేకల్ సమీపంలోని చందుపట్ల శాసనం ద్వారా తెలుస్తోంది. దీన్ని బట్టి ఆ యుద్ధంలో రుద్రమదేవి మరణించిందని చెప్పొచ్చు.

### ప్రతాపరుద్రుడు (క్రీ.శ.1289-1323)

రుద్రమదేవికి ముగ్గురు కుమార్తెలు. వారు.. ముమ్మడమ్మ, రుద్రమ్మ, రుయ్యమ్మ. పెద్ద కుమార్తె ముమ్మడమ్మ మహాదేవుడి భార్య. వీరి కుమారుడే ప్రతాపరుద్రుడు. ఇతడి కాలంలో కాకతీయుల అధికారం ఉచ్ఛస్థితికి చేరి, ఓ వెలుగు వెలిగి అస్తమించింది.

రుద్రమదేవి కాలం నుంచే స్వతంత్రించిన అంబదేవుడు, అతడి కొడుకు రెండో త్రిపురారిలు ప్రతాపరుద్రుడి సార్వభౌమాధికారాన్ని అంగీకరించలేదు. దీన్ని సహించని ప్రతాపరుద్రుడు నాయంకర వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి సైన్యాన్ని పటిష్ఠం చేసి అంబదేవుడిపై దండెత్తడానికి సమాయత్తమయ్యాడు. ఇది ఊహించిన అంబదేవుడు దక్షిణాన పాండ్యరాజులతో, ఉత్తరాన సేవుణుల(దేవగిరి యాదవులు)తో పొత్తు పెట్టుకున్నాడు. ప్రతాపరుద్రుడు క్రీ.శ.1291లో అంబదేవుని రాజధాని త్రిపురాంతకంపై ప్రచండ సైన్యాన్ని పంపాడు. కొలని సోమనమంత్రి కుమారుడు మనుమగన్నయ, ఇందులూరి పెదగన్నయమంత్రి కుమారుడు అన్నయదేవులు ఈ సైన్యానికి నాయకత్వం వహించారు. వీరు అంబదేవుణ్ని ఓడించి ములికినాడు వరకు తరిమికొట్టి కాయస్థ రాజ్యాన్ని కాకతీయ రాజ్యంలో కలిపారు. అంబదేవుణ్ని ఓడించిన తర్వాత ప్రతాపరుద్రుడు నెల్లూరుపై రెండు సార్లు దండెత్తాడు. నెల్లూరురాజు రాజగండ గోపాలుడికి మద్దతునిచ్చిన పాండ్యులను ఓడించాడు. రుద్రమదేవి చివరి కాలంలో కాకతీయులు కృష్ణానది దక్షిణాన ప్రాభవాన్ని కోల్పోగా, ప్రతాపరుద్రుడు దాన్ని తిరిగి నిలబెట్టాడు. ప్రతాపరుద్రుడి మూడో దండయాత్ర అంబదేవుడికి మద్దతు నిలిచిన దేవగిరి యాదవ రాజులపై జరిగింది. మనమగండగోపాలుడు, వర్ధమానపుర(మహబూబ్‌నగర్ జిల్లా) పాలకుడైన గోన విఠలుల నాయకత్వంలో ఈ యుద్ధం జరిగింది. గోనవిఠలుడు కృష్ణా, తుంగభద్ర ప్రాంతాన్ని దేవగిరి రాజుల నుంచి వశం చేసుకున్నాడు.

## మాదిరి ప్రశ్నలు

1. గణపతిదేవుడు మొదటగా ఎవరిపై దండెత్తాడు?
   1) రాజేంద్రచోళుడిపై
   2) అయ్య పినచోళుడిపై
   3) పృథ్వీశ్వరుడిపై
   4) చోడతిక్కనపై
2. ఎవరి కాలంలో వెలనాటి చోళ రాజ్యం కాకతీయ సామ్రాజ్యంలో అంతర్భాగమైంది?
   1) ప్రతాపరుద్రుడు 2) రుద్రమదేవి
   3) గణపతిదేవుడు 4) రుద్రదేవుడు
3. గణపతిదేవుడి దగ్గరకి తిక్కన సోమయాజిని రాయబారిగా పంపిన రాజు?
   1) రక్కనగంగ
   2) విజయ గండగోపాలుడు
   3) చోడతిక్కన
   4) రెండో మనుమసిద్ధి
4. నెల్లూరు మనుమసిద్ధికి సహాయంగా గణపతిదేవుడు ఎవరి నాయకత్వంలో తన సైన్యాన్ని పంపాడు?
   1) సామంతభోజుడు 2) జాయప్ప
   3) రేచర్ల బేతిరెడ్డి 4) ఓబిలిసి
5. గణపతిదేవుడు అపజయం పొందిన ఏకైన యుద్ధం?
   1) కడప 2) కాంచీపురం
   3) ముత్తుకూరు 4) పళైయూరు
6. ముత్తుకూరు యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
   1) క్రీ.శ.1262 2) క్రీ.శ.1263
   3) క్రీ.శ.1261 4) క్రీ.శ.1264
7. రుద్రమదేవి గణపతిదేవుడి కుమార్తె అని మొదట పేర్కొన్నవారు?
   1) నరహరి కవి 2) మార్కోపోలో
   3) గంగాధర కవి
   4) శేషాద్రి రమణ కవులు
8. రుద్రమదేవిని వివాహం చేసుకున్న వీరభద్రుడు ఏ వంశ రాజు?
   1) కోటవంశ 2) తూర్పు చాళుక్య
   3) యాదవ 4) వెలనాటి చోళ
9. రుద్రమదేవి క్రీ.శ.1259లో రాజ్యపాలనకు వచ్చి, ఏ సంవత్సరంలో రాజ్య కిరీటాన్ని ధరించింది?
   1) క్రీ.శ.1265 2) క్రీ.శ.1266
   3) క్రీ.శ.1269 4) క్రీ.శ.1267
10. ఓరుగల్లు కోట నిర్మాణాన్ని పూర్తిచేసిన వారు?
    1) గణపతిదేవుడు 2) ప్రతాపరుద్రుడు
    3) రుద్రమదేవి 4) రుద్రదేవుడు
11. కాకతీయుల రాజధానిని హన్మకొండ నుంచి ఓరుగల్లుకు మార్చింది?
    1) ప్రతాపరుద్రుడు
    2) రుద్రమదేవి 3) గణపతిదేవుడు
    4) రుద్రదేవుడు
12. ఏ యుద్ధ విజయం తర్వాత కాకతీయ సేనానులు గజపతిమత్త మాతంగ సింహ, ఒడ్డియ రాయమర్ధన అనే బిరుదులను పొందారు?
    1) వేంగి 2) కళింగ
    3) నెల్లూరు 4) కడప

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1) 3 | 2) 3 | 3) 4 | 4) 1 |
| 5) 3 | 6) 2 | 7) 4 | 8) 2 |
| 9) 3 | 10) 1 | 11) 3 | 12) 2 |

46. బౌద్ధ, జైన గ్రంథాల్లో ఆంధ్రదేశంగా పేర్కొన్న ప్రాంతాలు?
1) అశ్మక (అస్సక), ముళక (ముల్లక) ప్రాంతాలు
2) అశ్మక (అస్సక) 3) ముళక (ముల్లక)
4) ఏదీకాదు

47. చరిత్ర పరిశోధకులు ఏ ప్రాంతాన్ని అశ్మకదేశంగా పరిగణిస్తున్నారు?
1) వరంగల్ జిల్లా పరిసరాలు
2) మెదక్ జిల్లా పరిసరాలు
3) నల్లగొండ జిల్లా పరిసరాలు
4) నిజామాబాద్, కరీంనగర్ జిల్లా పరిసరాలు

48. నిజామాబాద్ జిల్లాలోని బోధన్‌ను ఏ పేర్లతో వ్యవహరించారు?
1) అశ్మక రాజధాని పోధన్, పౌదన్యపురం
2) ములక రాజధాని పైఠాన్
3) బోధన్ 4) ఏదీకాదు

49. తెలంగాణ ప్రాంతాన్ని సూచించే బౌద్ధ వాఙ్మయంలోని పదాలు?
1) పొదనవాడ (బోధన్) 2) లంబులికె (చిలుకూరు)
3) మంజీరికా దేశం (మెదక్), నాగభూమి (మహబూబ్‌నగర్)
4) ఏదీకాదు

# ‘తెలంగాణపురం’ ప్రస్తావన ఏ శాసనంలో కనిపిస్తుంది?

## తెలంగాణ చరిత్ర

1. తిలంగ, తిలింగా శబ్దాలు ఏ పురాణాల్లో ప్రస్తావించబడ్డాయి?
1) మత్స్య, వాయు పురాణాలు 2) గ్రంథాలు
3) వేదాలు 4) ఏదీకాదు

2. తెలుగువారు మెసపటోమియాకు ఎప్పుడు వలస వెళ్లినట్లు తెలుస్తోంది?
1) క్రీ.పూ.4 వేల ఏండ్ల క్రితం
2) క్రీ.పూ.2 వేల ఏండ్ల క్రితం
3) క్రీ.పూ.3 వేల ఏండ్ల క్రితం 4) ఏదీకాదు

3. క్రీ.పూ. నాటి మహాజనపదాల్లో ఒకటైన అస్సక మహాజనపదం ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నట్లు తెలుస్తోంది?
1) ప్రాణహిత, మూసీ 2) కృష్ణా, తుంగభద్ర
3) పాలేరు, డిండి 4) గోదావరి, మంజీరా

4. బర్మాలోని తెలుగుజాతిగా పిలువబడిన జాతి?
1) తమిళ 2) గుజరాతీ
3) తలైంగ 4) కన్నడ

5. గ్రీకు శాస్త్రజ్ఞుడు టాలమీ తన గ్రంథంలో వాడిన పదం?
1) తిలింగ 2) తెలింగ
3) టెలింగాన్ 4) ఏదీకాదు

6. 5వ శతాబ్దం నాటి జైన వాఙ్మయంలోని 'తెలివాహ', 'తేల్‌నది' ప్రయోగాలు దేన్ని తెలుపుతున్నాయి?
1) తెలుగు శబ్దం ప్రాచీనత 2) తెలుగు శబ్దం ప్రాధాన్యత
3) తెలుగు శబ్దం వివరణ 4) ఏదీకాదు

7. ఇరాక్‌లోని కిర్కుక్ పట్టణం సమాధులు తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రాంత సమాధులను పోలి ఉన్నాయి?
1) సిరిసిల్ల పరిసర ప్రాంతాలు
2) మెదక్ ప్రాంతంలోని మెగా లిథిక్ సమాధులు
3) చిలుకూరు పరిసర ప్రాంతాలు 4) ఏదీకాదు

8. తెలివాహ అనేది ఏ నది పేరు?
1) గోదావరి 2) తుంగభద్ర
3) మంజీర 4) ప్రాణహిత

9. తెలివాహ నదీ తీరంలోని తెలంగాణ జిల్లాల నుంచి తెలుగువారు గోదావరి లోయగుండా బంగాళాఖాతం చేరి, పాండిచ్చేరి, సింహళం మీదుగా అరేబియా సముద్ర మార్గంద్వారా ఏ ప్రాంతానికి వలస వెళ్లినట్లు తెలుస్తోంది?
1) మొహంజోదారో
2) మెసపటోమియా (నేటి గల్ఫ్ ప్రాంతాలు)
3) సింధూలోయలోని ప్రాంతాలు 4) ఏదీకాదు

10. బుద్ధుడికి పూర్వమే తెలుగువారు సువర్ణభూమి అనబడే దక్షిణ బర్మాకు వలసపోయి రాజ్యాలు స్థాపించినట్లు తెలిపే గాథలు?
1) పెరూ దేశపు గాథలు 2) చిలీ దేశపు గాథలు
3) బ్రెజిల్ దేశపు గాథలు 4) పైవన్నీ

11. తెలైంగులు 'మన్' భాషా లిపి దేన్ని పోలి ఉన్నట్లు పరిశోధకులు కనుగొన్నారు?
1) ప్రాచీన ఉర్దూ 2) ప్రాచీన మలయాళ
3) ప్రాచీన తెలుగు కన్నడ 4) ఏదీకాదు

12. బర్మా దేశంలోని తలైంగు జాతివారి నివాస భూమి తెలుంగు, తెలుగు దేశంగా వ్యవహరించినట్లు తెలిపినది?
1) ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం 2) ఆచార్య ఖండవల్లి
3) లక్ష్మీరంజనం 4) ఏదీకాదు

13. 5వ శతాబ్దం నాటి జైన వాఙ్మయంలో ఆంధ్ర, అంధక శబ్దాలతోపాటు గోచరించే మరో పదం?
1) తెలింగ 2) తైలింగ 3) తెలవాహ 4) ఏదీకాదు

14. సెరివణిజ జాతక కథ, జైన బృహత్కల్ప భాష్యాలలో తెలివాహ (తేల్) నదీతీరంలోని అంధకుల రాజధానిగా పేర్కొన్న నగరం?
1) అంధకపురం 2) జఫర్‌ఘడ్
3) బోధన్ 4) ఏదీకాదు



15. తెలివాహ అంటే అర్థం?
1) కృష్ణా నది 2) తెల్లని నది (గోదావరి)
3) మంజీర నది 4) పైవన్నీ

16. బౌద్ధ జాతక కథల్లో కృష్ణానదిని ఏమని పిలిచేవారు?
1) తెల్లని నది 2) ప్రాణహిత
3) కణ్ణబెణ్ణ (నల్లని నది) 4) పైవన్నీ

17. కణ్ణబెణ్ణ ప్రసక్తి ఏ శాసనంలో కనిపిస్తుంది?
1) మొదటి శాతకర్ణి భార్య నాగానిక వేయించిన నానాఘాట్ శాసనంలో
2) రెండో శాతకర్ణి వేయించిన నానాఘాట్ శాసనంలో
3) నాసిక్ శాసనం 4) ఏదీకాదు

18. ప్రాచీన తమిళ వ్యాకరణగ్రంథమైన 'తొల్కప్పియం'కు తెయ్ వచ్చియార్ రాసిన వ్యాఖ్యానంలో దేశీయ వాచకంగా కనిపించేది?
1) తెలింగం 2) తిలింగ 3) తెలుంగు 4) పైవన్నీ

19. 5వ శతాబ్దం నాటి తమిళ గ్రంథం 'అగత్తియం'లో కనిపించే పదం?
1) తెలింగ 2) తిలింగ
3) తెలంగన 4) తెలుంగం

20. శాతవాహన రాజ్య స్థాపకుడెవరు?
1) శ్రీముఖుడు 2) శ్రీనాథుడు
3) ఇంద్రవర్మ 4) పైఅందరూ

21. త్రిలింగమే తెలంగాణమని వ్యాప్తిలోకి తెచ్చినది?
1) అల్లసాని పెద్దన, ఇంద్రవర్మ
2) విన్నకోట పెద్దన, కాకునూరి అప్పకవి
3) శ్రీకృష్ణ దేవరాయలు, శ్రీనాథుడు 4) ఏదీకాదు

22. గ్రీకు భూగోళ శాస్త్రజ్ఞుడు (క్రీ.శ.150) టాలెమీ పేర్కొన్న 'టెలింగాన్ (త్రిలింగాన్)'ను దేనికి ప్రాచీన రూపంగా చెప్పవచ్చు?
1) ఆంధ్ర శబ్దానికి 2) తమిళ శబ్దానికి
3) తెలంగాణ శబ్దానికి 4) పైవన్నీ

23. తిలింగాననే కాలక్రమంగా లోక వ్యవహారంలో తిలింగానా, తెలంగాణగా మారిందని పేర్కొన్న ప్రసిద్ధ చరిత్రపరిశోధకులు?
1) మల్లంపల్లి సోమశేఖర శర్మ 2) సోమనాథుడు
3) మల్లికార్జునుడు 4) పైవన్నీ

24. శాతవాహనుల మొదటి చక్రవర్తి శ్రీముఖుని నాణేలు ఎక్కడ లభించాయి?
1) నల్లగొండ జిల్లా పాలకొండ
2) కరీంనగర్ జిల్లా కోటిలింగాల
3) కొలనుపాకలోని కల్వచెడు 4) ఏదీకాదు

25. కోటి లింగాల దేనిగా భావించబడుతోంది?
1) ఆర్యుల రాజధాని 2) ఆంధ్రుల రాజధాని
3) శాతవాహనుల తొలిరాజధాని 4) ఏదీకాదు

26. 'తెలంగాణపురం' ప్రస్తావన ఏ శాసనంలో కనిపిస్తోంది?
1) మెదక్ జిల్లా తెల్లాపూర్‌లో లభించిన శాసనంలో
2) మెదక్ జిల్లాలోని పొట్లచెరువు శాసనంలో లో
3) వరంగల్ జిల్లా కొరవి ప్రాంతంలోని శాసనంలో
4) సిరిసిల్ల ప్రాంతంలోని శాసనంలో

27. ఐతరేయ బ్రాహ్మణంలో 'ఆంధ్ర' అనే పదాన్ని దేనిపరంగా ఉపయోగించారు?
1) మతపరంగా 2) భాషపరంగా
3) జాతిపరంగా 4) పైవన్నీ

28. బౌద్ధ సాహిత్యంలో ఆంధ్ర దేశాన్ని ఏ పేర్లతో పేర్కొన్నారు?
1) మంజీర, వజ్రదేశం, నాగభూమి
2) వజ్రదేశం, నాగభూమి
3) నాగభూమి 4) మంజీర

29. ఆంధ్ర దేశానికి పర్యాయపదంగా వాడబడుతున్నది?
1) తెలింగ దేశం 2) త్రిలింగ దేశం
3) తెలుంగ దేశం 4) పైవన్నీ

30. ఆంధ్రదేశాన్ని త్రిలింగ దేశం అని వర్ణించినవారు?
1) శ్రీకృష్ణదేవరాయ ఆస్థాన కవి అల్లసాని పెద్దన
2) ధూర్జటి
3) ప్రతాపరుద్రుని ఆస్థాన కవి విద్యానాథుడు
4) ఏదీకాదు

31. మధ్య ఆసియాలోని చక్షునది తీరంలో ఆంధ్రులు నివసించేవారని తెలిపే పురాణాలు?
1) వాయు, బ్రహ్మాండ పురాణాలు
2) వాయు పురాణం
3) బ్రహ్మాండ పురాణం 4) పైవన్నీ

32. బౌద్ధ వాఙ్మయం, సింహళ, నయాము దేశ వాఙ్మయాల్లో కృష్ణానది ప్రాంతాన్ని ఎలా వర్ణించారు?
1) అస్సక 2) నాగభూమి 3) విదర్భ 4) పైవన్నీ

33. నాగలోకంగా ప్రసిద్ధి చెందినది?
1) అశ్మిక 2) పైఠాన్ 3) సింహళం 4) ఏదీకాదు

34. నాగజాతి నిర్మూలనకు సర్పయాగం చేసినవారు?
1) జనమేజయుడు 2) సామ్రాట్
3) విరాట్ 4) ఏదీకాదు

35. ఆంధ్రులు భిన్న జాతుల సమ్మేళనమని తెలిపే 'ఆంధ్రాశ్చబహవః' అనే పదం ఏ గ్రంథంలోనిది?
1) రామాయణం 2) మహాభారతం
3) మహాభాగవతం 4) పైవన్నీ

36. శాతవాహనుడు యక్షుని కుమారుడని తెలిపేది?
1) కథా సరిత్సాగరం 2) సరిత్సాగరం
3) అస్సక జాతకం 4) ఏదీకాదు

37. ఆంధ్ర దేశాన్ని త్రిలింగ దేశమని పిలువడానికి కారణం?
1) శ్రీశైలం, ద్రాక్షారామం అనే శైవ క్షేత్రాల మధ్య విస్తరించి ఉండటం
2) శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం అనే మూడు శైవ క్షేత్రాల మధ్య విస్తరించి ఉండటం
3) కాళేశ్వరం, ద్రాక్షారామం అనే శైవ క్షేత్రాల మధ్య విస్తరించి ఉండటం
4) ఏదీకాదు

38. తెలుగు శబ్దానికి కారణంగా భావిస్తున్న జాతి?
1) తెలగ 2) తెలింగ 3) తెనగ 4) ఏదీకాదు

39. తెలగలు అనే అనార్యజాతి నివసించే ప్రాంతం?
1) ఆంధ్ర 2) తెలంగాణ
3) తెలంగాణం 4) ఏదీకాదు

40. క్రీ.పూ.700 నాటికే కొన్ని ఆంధ్ర గణాలు యమునాతీరంలోని సాల్వ దేశంలో ఉండేవని తెలిపే గాథ?
1) ఆవస్తంబ ఋషి గాథ 2) సెరివణిజ జాతక గాథ
3) పెరూదేశపు గాథలు 4) ఏదీకాదు

41. ఆంధ్రులు తేల్ నదీతీరంలో అంధకపురం నిర్మించినట్లు తెలిపే గాథ?
1) ఆవస్తంబ ఋషి గాథ 2) సెరివణిజ జాతక గాథ
3) బౌద్ధ జాతక గాథ 4) ఏదీకాదు

42. తెనుగు అనే మాటకు అర్థంగా భావించబడుతున్నది?
1) దక్షిణ దిక్కుగా తిరుగువారు లేదా ప్రయాణం చేయువారు
2) ఉత్తర దిక్కుగా తిరుగువారు
3) తూర్పు దిక్కుగా ప్రయాణించువారు
4) పైవారందరూ

43. 'త్రిలింగ' పదమే తెలుగుగా మారిందన్న అభిప్రాయానికి ఆమోదముద్ర వేసిన 'కావ్యాలంకార చూడామణి' గ్రంథ కర్త ఎవరు?
1) అల్లసాని పెద్దన 2) కాకునూరి అప్పకవి
3) విన్నకోట పెద్దన్న 4) పైవారందరూ

44. తొలి తెలుగు మాట?
1) నాగబు 2) అశ్మిక 3) తెలవాహ 4) పైవన్నీ

45. 'ఆంధ్ర', 'తెనుగు', 'తెలుగు' పదాల్లో అతి ప్రాచీనమైనది?
1) ఆంధ్ర (క్రీ.శ.2వ శతాబ్దం)
2) తెనుగు (క్రీ.శ.5వ శతాబ్దం)
3) తెలుగు (10వ శతాబ్దం) 4) ఏదీకాదు

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-4, | 4-3, | 5-3, |
| 6-1, | 7-2, | 8-1, | 9-2, | 10-1, |
| 11-3, | 12-1, | 13-3, | 14-1, | 15-2, |
| 16-3, | 17-1, | 18-1, | 19-4, | 20-1, |
| 21-2, | 22-3, | 23-1, | 24-2, | 25-3 |
| 26-1, | 27-3, | 28-1, | 29-2, | 30-3, |
| 31-1, | 32-2, | 33-3, | 34-1, | 35-2 |
| 36-1, | 37-2, | 38-1, | 39-3, | 40-1, |
| 41-2, | 42-1, | 43-3, | 44-1 | 45-2, |
| 46-1, | 47-4, | 48-1, | 49-3, | |